# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 08, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## ప్రశాంతంగా ముగిసిన రెండో రోజు నిమజ్జనం

వివరాలు లోపలి పేజీల్లో



# నేతన్నకు రుణ విముక్తి.. ఎప్పుడో..?

- ఏడాది గడుస్తున్నా ఎదురుచూపులే
- మాఫీ నిధులపై ఆశగా ఎదురుచూస్తున్న నేత కార్మికులు
- జీవో జారీ అయి ఆరు నెలలు
- జాడలేని నిధుల జమ
- బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** చేనేత కార్మికులు ప్రభుత్వ హామీపై ఆధారపడి, వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తారని మార్చి 9, 2025న జీవో ఆర్టి నం. 56 ద్వారా ప్రకటించినప్పటికీ, ఆరు నెలలు గడిచినా ఏ ఒక్క కార్మికుని ఖాతాలో రుణమాఫీ నిధులు జమ కాలేదు. ఫలితంగా నేతకార్మికులు బ్యాంకుల ఒత్తిళ్లతో, వడ్డీ పెరుగుదలతో, ఆర్థిక ఒత్తిడితో తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.జీఓ జారీ జారీ నెలలు గడిచిపోతున్న నిధుల విడుదల ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు . నేటికీ ఏ ఒక్క నేత కార్మికునికి రుణమాఫీ నిధులు జమకు నోచుకోకపోతుండడంతో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి తరచూతీవ్రఒత్తిళ్లుఎదురవుతున్నాయి. ఇదిలా ఉండగా గత సంవత్సరం నిర్వహించిన చేనేత జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నేత కార్మికులకు రుణమాఫీ నిధులను మాఫీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది . ఏడాది గడిచిపోతున్న రుణమాఫీ నిధులను మాఫీ మాఫీ చేస్తున్నట్లు జీవో విడుదలై ఆరు నెలలు గడిచిపోతున్న రుణమాఫీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు.



## యూరియా కోసం.. రాళ్లు, కర్రలతో కొట్టుకున్న రైతులు..

### ఆఫీస్ ఫర్నీచర్ ధ్వంసం..

16వ పేజీలో...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
దేశంలో పాలక ప్రభుత్వాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు జై జవాన్.. జై కిసాన్ అంటూ రైతే దేశానికి వెన్నముక అంటూ, ఆ రైతుల వెన్నముకలను రెండు నెలలుగా విరిచిపారేస్తున్న సంఘటనలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం జరుగుతునే ఉన్నాయి. ఇక్కడ చూసిన ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లలో నిలబడడం, చెప్పులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, బడికి పోయే విద్యార్థులను సైతం క్యూలైన్‌లలో నిలబెట్టి పొద్దాంత పోరాటం చేస్తే.. పొద్దుపూకే సరికి సాధించిన విజయం ఆ ఒక్క యూరియ బస్తే. 45రోజులుగా యూరియ బస్తాల కోసం రైతాంగం, కరీంనగర్ పాత జిల్లా పరిధిలో యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ఆదివారం సైదాపూర్ మండలం వెన్నంపల్లి ప్రాథమిక సహాకార సంఘం వద్ద యూరియా కోసం మండలంలోని ఎక్లాస్‌పూర్





7వ పేజీలో...

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీ
- సేవలపై రోగులతో ఆరా

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల

## నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి..)

**బ్యాంకుల ఒత్తిళ్లు..**

రుణమాఫీ ఆలస్యంతో బ్యాంకులు తరచూ వసూలు కోసం నోటీసులు, ఫోన్ కాల్స్ చేస్తున్నారు. వడ్డీ పెరుగుతున్న కారణంగా కొందరి అప్పులు రెట్టింపు అయ్యాయి. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోతుండడంతో లబ్ధిదారుల ఖాతాలు మొండి బకాయి ఖాతాలో నమోదు అవుతున్నాయి.

**నేతకార్మికుల ఆవేదన...**

ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఆశ పెట్టాము. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖాతాలో లేదు. ఇప్పుడు బ్యాంకులు వసూలు చేయాలని ఒత్తిడులు పెడుతున్నారు. కుటుంబాలు కష్టంలో ఉన్నాయని పలువురు నేత కార్మికులు వాపోతున్నారు. ఇక వృత్తిలో కొనసాగడం కష్టంగా మారిందని, అప్పుల భారం పెరిగి పిల్లల భవిష్యత్తుపై భయపడాల్సిన దుస్థితి నెలకొన్నది. పరిస్థితి ఇలానే మరి కొంతకాలం కొనసాగితే చేనేత వృత్తిని వదిలేసి వేరే ఉపాధి మార్గాలను వెతుక్కోవలసిన పరిస్థితులు క్షేత్ర స్థాయిలో కనిపిస్తున్నాయి.

**నిధుల విడుదల జాప్యంపై వృత్తి ప్రభావం..**

రుణమాఫీ నిధులు ఆలస్యంతో చేనేత రంగానికి నష్టం. కొత్త తరాలు చేనేత వృత్తిలోకి రావడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతకార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఆధారపడి, అప్పులు నిలిపి పెట్టారు. ఆరు నెలల తర్వాత కూడా నిధులు లభించకపోవడంతో ఆర్థిక భారంతో, కుటుంబ సమస్యలతో, వృత్తి వదిలే పరిస్థితిలో ఉన్నారు. సమస్య తక్షణ పరిష్కారం కాకపోతే చేనేత రంగం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, కొత్త తరం చేనేతలో కొనసాగడంపై దీర్ఘకాల ప్రభావం పడే అవకాశం ఉంది.

# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగం అయ్యాయి**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**



సెప్టెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించారు. విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని మెచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆ చిన్నారుల మండపాన్ని ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు. కాగా ఆ చిన్నారుల ప్రతిభను గుర్తించిన వినయ్ భాస్కర్ ఆదివారం రోజున తన ఇంటికి పిలిపించి వారిని అభినందించారు. ఆ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు. చిన్నారులకు బహుమతిగా జామెట్రీ బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్, చాకొలెట్స్ అందించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్రీ, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



బయ్యారం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 7 బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాహసిల్దార్ నాగరాజు మండల వ్యాప్తంగా కొనసాగుతున్న యూరియా అమ్మకాలను ఆదివారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల వ్యాప్తంగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రెవిన్యూ యంత్రాంగం వ్యవసాయ, పోలీస్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పక్కా ప్రణాళికతో యూరియా సరఫరా చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సహకార, ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారిని రాంజీ ఆదివారం అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్కరికి ఏరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక, కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు, అందులో భాగంగానే ఆదివారం ఉదయమే ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి అమ్మకాలను సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం కేంద్రాలలో ఉన్న స్టాక్ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, రెవిన్యూ సిబ్బంది, ఏఈఓ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరు నయ వంచకులే

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**
**రైతుల పక్షాన సాగునీటి కోసం పాదయాత్ర**
**వెంకటాపురం నుండి నష్కల్ వరకు సాగిన పాదయాత్ర**

ఐనవోలు, ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు నమ్మిం చి మోసం చేసే నయ వంచకులేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు ఘాటుగా విమ ర్శించారు. స్టేషన్ ఘన్ పూర్ ని యోజకవర్గ పరిధి ఐనవోలు మండలం వెంకటాపురం గ్రా మం నుండి నష్క ల్ వరకు రై తుల పక్షాన సాగునీటి కోసం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రా జయ్య చేపట్టిన పాదయాత్ర ను మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి ఎర్రబెల్లి మా ట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎ మ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు తనతో తిరిగిన వారేనని వారి బుద్ధి ఎట్లాంటిదో తెలుసని, తు పాకి రామన్న, పిట్టల దొర మా టలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో అధికా రం కోసం హామీలు ఇచ్చి అమ లు చేయకుండా మాయ మాట లు చెబుతూ కాలయాపన చే స్తున్నారని మండిపడ్డారు. దేవా దుల కాలువల్లో సాగునీరు లేక యూరియా కోసం రైతులు అరి గోసలు పడుతున్నారన్నారు.

## వీరభద్రుని ఆలయ మూసివేత

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర ఆలయం ను మూసివేశారు. ఆదివారం రోజున చంద్రగ్రహణ సంభవిస్తున్న అందున ఆలయం బంధనం చేయడం జరిగిందని ఈనెల 8న సంప్రోక్షణ జరిపిన తదనంతరం యధావిధిగా అభిషేకములు అర్చనలు స్వామివారి అర్జిత సేవలు నిర్వహించబడునని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఆలయ బంధన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రాజయ్య ఉప ప్రధానార్చకులు రాంబాబు అర్చకులు వీరభద్రయ్య వినయ్ శర్మ శరత్ చంద్ర రవి శర్మ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంలో తక్షణమే నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి రేషన్ చౌక ధరల దుకాణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ రేషన్ డీలర్ల తో మాట్లాడినట్లు మీడియాతో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో మేలు చేస్తుందని ఈ రోజు పేద ప్రజలు సంతృప్తి గా తింటు న్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు వినియోగించుకుంటున్నారని అన్నారు వెంటనే మండలంలోని చౌక ధర దుకాణాల్లో ప్రధానమంత్రి ఫోటోను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో బీజేపీ పార్టీ నాయకులు శ్యాం మ్ సింగ్ చల్ల రవీందర్ రెడ్డి ఎడ్ల రఘోతం రెడ్డి మద్దె అనిల్ అంబీర్ శ్రీనివాస్ గొర్రె శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు...

## బ్రెయిన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



కొత్తపల్లి గ్రామంలో బ్రెన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామ ప్రజలందరూ చంద్రశేఖర్ మృతిని శోకసముద్రంలో ఉన్నారు. మృతుడి పట్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మండల సురేందర్, మండల రెడ్డి సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి మిత్రబృందమైన కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కొంగల రామచంద్ర రెడ్డి గుండేటి శ్రీధర్ గుడికందుల భాస్కర్ గుడికందుల వెంకట్ గుడికందుల శ్రీనివాస్ శ్రీహరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు.

# ఏకె చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం

**- కులమతాలకు అతీతంగా రక్తదానం చేసిన దాతలు**

**- రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదాతలు కావడమే**

**- ట్రస్టు కన్వీనర్ మాజీద్ అఫ్సర్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

రక్తదానం చేయడమంటే మరొకరికి ప్రాణదాతలు కావడమేనని జనగామ ఏకే చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ మాజీద్ అఫ్సర్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డలో ఏ.కే చారిటబల్ ట్రస్ట్ కన్వీనర్ మాజీద్ అఫ్సర్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రముఖ వైద్యులు, ట్రస్ట్ ఛైర్మెన్ డాక్టర్ అబ్దుల్ మొయిజ్ హాజరుకాగా, దాతలు పెద్దఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా



మాజీద్ అఫ్సార్ మాట్లాడుతూ ఏకే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మధ్యతరగతి వర్గాల కోసం కొన్నేళ్లుగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని, అలాగే మీలాద్ ఉన్ నబి పురస్కరించుకొని సమాజానికి మేలు చేసే రక్తదాన శిబిరం వంటి కార్యక్రమం నిర్వహించామని, రక్తదానం




అనేది ప్రాణదానం వంటిదేనని, ఒక యూనిట్ రక్తం ద్వారా నలుగురికి ప్రాణం దక్కుతుందని ఆయన తెలియచేశారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరగాలని కోరారు. ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రేరణ కలిగిస్తుందని మతపరమైన వేడుకలను శాంతి, సామరస్య వాతావరణంలో జరుపుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరంగా ఉండేవిధంగా జరపడం మంచి ఉదాహరణ అని తెలిపారు. తమపిలుపు మేరకు పెద్దసంఖ్యలో వచ్చి రక్తదానం చేసిన దాతలకు ముఖ్యంగా యువకులకు ధన్యవాదాలు తెలియచేశారు. కాగా, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన రక్తదాన శిబిరంలో 58మంది రక్తదాతలు రక్తదానం చేయగా వారికి రక్తదానంచేసిన సర్టిఫికెట్లను ముఖ్యఅతిథులు అందచేశారు. కార్యక్రమంలో సైఫ్, కైఫ్, అర్షద్ ఉర్ రెహమాన్, మొయిజ్, గౌసి, సాదిక్, మాజీ కౌన్సిలర్ సమద్, మహమ్మద్ అజారుద్దీన్, సాజిద్, షకీల్, జాని, గులాం, ముజ్జు, టిప్పు, రియాజ్, రిజ్వాన్, అశ్రఫ్, ఖాదర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.




# సబ్ సెంటర్లలో యూరియా అందుబాటులో ఉంది

**- వ్యవసాయాధికారి విధ్యాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలో వ్యవసాయశాఖ ద్వారా, సహకార కేంద్రం బచ్చన్నపేట ద్వారా యూరియా అదనపు సేల్ కౌంటర్లు ఐదు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి విధ్యాకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కొన్నే రైతు వేదిక పరిధిలో కొన్నే సబ్‌సెంటర్, లింగంపల్లి రైతు వేదిక పరిధిలో లింగంపల్లి సబ్‌సెంటర్, పడమటి కేశవాపూర్ పరిధిలో నాగిరెడ్డిపల్లి సబ్‌సెంటర్, ఆలింపూర్ పరిధిలో కట్కూర్ సబ్‌సెంటర్, కోడవటూర్ రైతు వేదిక పరిధిలో కోడవుటూర్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా సబ్‌సెంటర్లకు యూరియా అందుబాటులో చేసి ఆయా గ్రామాల రైతులకు ముందుగా సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయా రైతు వేదిక పరిధిలోని గ్రామాల రైతులందరూ ఆసబ్ సెంటర్‌లలో యూరియా తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. రైతులందరూ ఈ అవకాశాన్ని వారి గ్రామాల పరిధిలోనే ఉపయోగించుకోగలరని కోరారు.



# బాధిత కుటుంబానికి స్నేహితుల సహాయం

*తరిగొప్పుల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

తరిగొప్పులమండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2008-09 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన "స్నేహం కోసం ఫౌండేషన్" తరుపున, అదే బ్యాచ్‌కు చెందిన



మండలంలోని బొత్తలపర్రె గ్రామ భూక్య సంపత్ తండ్రి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్నేహంకోసం ఫౌండేషన్ లక్ష్యం - స్నేహితుల మధ్య అనుబంధాన్ని కాపాడుతూ, అవసరమైన సమయంలో అండగా నిలబడటం, ఇదే మార్గంలో ప్రతీమిత్రునికి అండగా నిలిచే ప్రయత్నం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చింతల జైపాల్, అంకం రాజు, సురేందర్, జాటోత్ శ్రీను, వేణు, సంపత్, రామకృష్ణ, రాజు, శరత్ తిరుపతి, ఎల్. శ్రీను, సంపత్, బాలు, పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధిపథంలో నడవాలంటే మోడీప్రభుత్వంతోనే సాధ్యం

*తరిగొప్పుల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ స్థానిక ఎన్నికల ప్రచారం మండలపరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల్ సంయోజక్ దండ్యాల బిక్షపతిరెడ్డి, మండలఅధ్యక్షుడు శ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ దేశం మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు జీల సతీష్ యాదవ్, యువమోర్చా నాయకులు రాజుయాదవ్, సంపత్ యాదవ్, అనిల్ నాయక్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.






# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన ఆరబాటి గోపాల్ రావు(68) అనే వ్యక్తికి చెట్టుకు ఉరి వేసుకొని హత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య అరబాటి శకుంతల పోలీస్ స్టేషన్ కి వచ్చి తనకు ముగ్గురు కూతుర్లు కలరని, వారందరికి వివాహం చేశామని, శనివారం తన భర్త అరబాటి గోపాల్ రావు సాయంత్రం 6:30 గంటల ప్రాంతన బర్రెకు గడ్డి కోసం పొలానికి వెళ్తున్న అని చెప్పి ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో తన మరిది కొడుకు అయిన అరబాటి గణేష్ అను అతడికి తెలిపి వెళ్లి చూసిరా అని చెప్పగా అతడు వెళ్లి చూసేసరికి తన భర్త పొలం వద్ద చెట్టుకి తాడు సహాయంతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని తెలిపడని అన్నారు. తాను వెళ్లి చూసేసరికి చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడని, తన భర్త ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండేవాడని, ఇది మనసులో పెట్టుకొని చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి మౌనిక కు 2021లో కొత్తపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి శివాజీ తో వివాహం జరిగిందని, వివాహ సమయంలో ఆరు లక్షల నగదు, ఆరు తులాల బంగారం, ఇతర పెట్టిపోతలు అన్ని ఇచ్చి వివాహం జరిపించారని, తర్వాత ఒక సంవత్సరం బాగానే ఉన్నాడని, తర్వాత నుంచి ప్రతిరోజు తాగి వచ్చి తనని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ తన అమ్మగారింటికి వెళ్లిపోవాలని హింసించాడని తన భర్త మిడిదొడ్డి శివాజీ తన అత్త మిడిదొడ్డి చిలుకమ్మ, తన మామ మిడిదొడ్డి రాజయ్య, బావ మిడిదొడ్డి శంకర్, యారాలు మిడిదొడ్డి సంధ్య, ఆడపడుచు స్రవంతి, ఆమె భర్త రంజిత్ అందరూ కలిసి తనను 10 లక్షలు అదనపు కట్నం తీసుకురావాలంటూ హింసిస్తూ వేధిస్తుండడంతో ఇంట్లో నుండి వెళ్లగొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# మృతురాలు కుటుంబానికి పరామర్శ

*నర్మెట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని ఆగాపేటకు చెందిన వల్లంపట్ల వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆదేశాలతో పార్టీ శ్రేణులు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌలి, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు కొముర వెంకన్న, గౌరబోయిన కరుణాకర్, శనిగరం సుదర్శన్, కొత్త ఫిలిప్, బుడ్డ నరేష్, కందుల నవీన్, బొడ్డు ఎల్లయ్య, వల్లంపట్ల సుధాకర్, కందుల కిరణ్, చిన్న వెంకటయ్య, చిరంజీవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I katkam Ganga Sayab** S/o Katkam Mallaiah R/o 1-125, Mogalpet, Mallapur, Jagtial, Telangana - 505331. I have changed my name from Katkam Gangareddy to **Katkam Ganga Sayab.**

(Ro.No.21827)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి, ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం మేడిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు..ఈ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో హైమస్ లైట్స్ ను ప్రారంభించి, పనుల జాతరలో భాగంగా గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఈత చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొని ఈత చెట్లను నాటారు.. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో గ్రామ పెద్దలు సహకారలతో గ్రామాల్లో ఉన్నవారు ముందుకు రావడం అభినందనీయం అన్నారు..ప్రజా ప్రభుత్వంలో విద్యా అభివృద్ధికి కృషిరాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దే పెట్టుకొని విద్యా విధానంలో పెను మార్పులు తీసుకవస్తున్నారని అన్నారు. గురుకులంలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య, ఆహారం ఆందజేస్తున్నట్లు అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యార్థులకు ఒకే రకమైన మెనూ ప్రకారం భోజనం అందజేయడం జరుగుతుందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య విధానంలో పెను మార్పులు చేస్తున్నారని, ఐటిఐ లను ఏటీసి లు మార్పు చేస్తున్నారని200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటిని ఎర్పాటు చేసినట్లు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలో పదకొండు సంవత్సరాలు త్వరాత డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టుల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు...విద్యార్థి జీవితం ఎంతో ఉన్నతమైనదని ఈ రోజులు మళ్లీ జీవితంలో రావని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు..మేడిపల్లి మండల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్..విద్యుత్ శాఖ అధికారులు సైనికుల్లా పని చేశారు

### మీ సేవలు అభినందనీయం


### జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం



**కోరుట్ల, ప్రభాతవార్త :** కరెంటోళ్ళు కంటి రెప్పవాల్చలే సేవలు భేష్.. సమన్వయంతో సైనికుల్లా పని చేశారు శభాష్..అని అందరినోటా అనిపించుకొనేలా అంకితభావంతో పని చేయడం అభినందనీయం జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. వినాయక నవరాత్రోత్సవాలు ఆరంభం నుండి నిమజ్జనోత్సవం నిర్వహించే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కడికక్కడ సిబ్బంది విగ్రహాలు తరలింపులో జాగ్రత్తలు పాటిస్తూ, అవసరమైన మరమ్మత్తులు గుర్తించి సకాలంలో పూర్తి చేసి విగ్రహాలు తరలింపు, మండపాల ఏర్పాట్లలో సేవలు అందించారని ఎస్ఇ సుదర్శనం తెలిపారు. కోరుట్ల పట్టణంలో నవరాత్రోత్సవాల్లో సుమారు 160 మండపాలలో ఎక్కడా సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతీ నిర్వాహకులు వరకు విద్యుత్ శాఖ భద్రతా సూచనలు, సలహాలు అందించారన్నారు. గురువారం నుండి శుక్ర, శని, ఆది వారం వరకు నాలుగు రోజులు నిమజ్జనోత్సవాల్లోనే నిమగ్నమై నిద్రాహారాలు మాని నిరంతరాయ సేవలు అందించిన సిబ్బందిని అభినందించారు. పట్టణంలో శోభాయాత్ర మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ సమస్య తలెత్తకుండా పనిచేశారని కొనియాడారు. అవసరమైన చోట ఇంటర్నెట్, డిష్ కేబుళ్ల తొలగ్నిపు, అవసరమైన చోట ఎత్తు స్థంబాలు వేసి తీగలు సరి చేశారని, విద్యుత్ సిబ్బంది జాకెట్స్, క్యాప్స్ ధరించిన సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎస్ఇ సుదర్శనం, డీఇ మధుసూదన్, వినాయక నవరాతోత్సవాలలో విశేష సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొనియాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో సైనికుల్లా కోరుట్ల ఏడీఇ బి. రఘుపతి, ఏఇలు శ్యామ్, సత్యనారాయణ, సబ్ ఇంజనీర్ లు శశిధర్, ప్రశాంత్, ఫోర్మెన్ రాజవీరు, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, మిస్కిన్, లైన్ మెన్ వేణు, రమేష్, శ్రీనివాస్, వేణు, తిరుపతి, రమేష్, కిరణ్, రాకేష్ తదితర సిబ్బంది పని చేసి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల, ప్రజల మన్ననలు పొందారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

**మేడిపల్లి, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సహకరించడం అభినందనీయమని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కట్లకుంట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పాఠశాలలో 199697 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసుకోని ఉన్నత చదువులు చదివి ముంబాయిలో స్థిరపడిన శ్రీపతి శ్రీనివాస్ తన తండ్రి శ్రీపతి గంగరాజం జ్ఞాపకార్థం తనకు విద్యా బుద్దులు నేర్పి, తన అభివృద్ధికి కారణమైన పాఠశాలకు ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని 1లక్షా యాభై వేల విలువగల మెయిన్ గేట్, గేట్ పైన కమాన్, రెండు తరగతి గదులను డిజిటల్ తరగతులుగా మార్చుటకు అవసరమైన ఆండ్రాయిడ్ టీవీ, కే యాన్ కు అవసరమైన స్క్రీన్, సెక్యూరిటీ బాక్స్, రెండు తరగతి గదులకు అవసరమైన నెట్ వైరింగ్ ,ఆహుజ బి టి ఏ పోర్టబుల్ సౌండ్ సిస్టమ్, వన్ టీబీ సామర్థం ఉన్నా మెమొరీ కార్డు అందజేశారు. ఘనమైన సేవా కార్యకమాలు చేస్తున్న శ్రీపతి శ్రీనివాస్ అభ్యర్తన మేరకు మన శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాఠశాలకు విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన శ్రీనివాస్ ను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం లో శ్రీపతి శ్రీనివాస్, 199697 పదవ తరగతి క్లాస్ మేట్స్ పాల్గొన్నారు.



## సామాజిక సేవతోనే యువతకు గుర్తింపు లభిస్తుంది

### జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణం లోని హాజీపూర కింగ్స్ గార్డెన్ లో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో సామాజిక కార్యకర్తల సన్మానం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిఆరెస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో యువత సమాజ సేవలో ముందంజ లో ఉందని అన్ని వర్గాలకు చెందిన యువత కలిసిమెలిసి సమాజ సేవకు కలిసి కదలడం సంతోషకర మన్నారు. సామాజిక సేనతో వచ్చే మానసిక సంతృప్తి, కుల మతాలకతీతంగా సేవ చేయాలని గుర్తు చేశారు. కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహస్తున్న ఈ కార్యక్రమం సమాజ సేవకులకు నుంచి ఉత్సాహం అందిస్తుందన్నారు. రక్తదానం పేదలకు సాయంగా నిలవడం ఆపద సమయంలో అండగా ఉండడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతూన్న సామాజిక సేవకులు తమ స్ఫూర్తిని అలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధిక్, ఇలియాజ్ ఖాన్, మసూద్ ఆలీ, కాంగ్రెస్ నాయకులు నయీమ్, టీఆర్ఎస్ నాయకులు ఫహీమ్, సోషల్ ఆక్టివిటీస్ బ్లడ్ డోనర్స్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టరేట్ లో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం



**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలం లోని మొత్తం 120 మంది ఉపాధ్యా యులకు గాను ముగ్గురు ఉత్తమ ఉపాధ్యా యులుగ ఎంపికవ్వడం జరిగింది. వారికి ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆడిటరియం లో పురస్కారాలు ప్రధానం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోనిమన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పూదరి లక్ష్మీ ృనారాయణ, గోవిందారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి. రాజేశం, రాగోజిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి. ఈశ్వరయ్య 2025 సంవత్సరానికి గాను జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు. ఈ ఎంపిక పట్ల భీమారం మండల ప్రజలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భీమారం మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రోజు రోజుకూ మారుతున్న కాలానికనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని అన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కోరుట్ల లో వసతుల కల్పనకు అసద్ ఓవైసీ ప్రభుత్వానికి వినతి

### వెంటనే సదుపాయాలు కల్పించాలని హెల్త్ మినిస్టర్ కి ఫోన్లో కాల్

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించడానికి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు కోరుట్ల ఎం ఏ రఫీ అధ్యక్షతన ఎంఐఎం పార్టీ కోరుట్ల నాయకులు ఆదివారం రోజున హైదరాబాద్ లో నీ దారుసలాం పార్టీ కార్యాలయం లో పార్టీ అధినేత అధ్యక్షులైన అసదుద్దీన్ ఓవైసీ ని కలిసి వివరించారు. ఈ సందర్భంగా ఎంఏ రఫీ మాట్లాడుతూ కోరుట్ల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో రోగులకు సంబంధిత వైద్యులు నిపున్యులు లేనందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆస్పత్రిలో వైద్య నిపుణులు ఎం.ఎస్, ఆర్థో, ఎండి జనరల్ ఫిజీషియన్, ఈ ఎన్ టి, ఐ స్పెషలిస్ట్, ఇతర వైద్య నిపుణులు లేనందున ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిందిి వస్తుందని అలాగే ఆస్పత్రిలో ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ , వివిధ డయాగ్నస్టిక్ పరికరాలు, మరియు ఇతర పరికరాలు లేనందున ప్రజలకు వైద్యంలో చాలా ఇబ్బందులు కలుగుచున్నదని, ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాప్, ఇతర సిబ్బంది లేనందున ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరైన సేవలు అదించడంలో చాలా ఇబ్బందులు కలుగుచున్నదని తెలిపారు. స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ఫోన్ చేసి కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు. ముస్లిం ప్రజల యొక్క బైతుల్ మాల్ కోరుట్ల చారిటీ సంస్థకు సంబంధించిన భవన నిర్మాణం కోరుట్ల గడి బురుజు ఏరియాలో ఇవ్వాలని, ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జగిత్యాల బి.సత్య ప్రసాద్ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ రఫీ తోపాటు కార్యదర్శి అబ్దుల్ వాజిద్, సహాయ కార్యదర్శి అబ్దుల్ రహీం, మహమ్మద్ సల్మాన్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాల్గొన్నారు.



## డిటిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ మధ్యన్తర కౌన్సిల్ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,




డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన గర్ల్స్ హై స్కూల్ జగిత్యాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఏ నరేందర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతిపై మంచిర్యాల జిల్లా వెళ్ళినందున జిల్లా శాఖ కార్యదర్శిగా ఉన్నటువంటి గట్ల సంతోష్ గారిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి డి శ్యామ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఏ నారాయణ రెడ్డి హాజరైనారు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రామేశ్వర్ రవీందర్ రెడ్డి గారు పద్మ కార్యదర్శులుగా రాజేందర్ గంగరాజన్ గారు నీలం సంపత్ అడిట్ కమిటీ కన్వీనర్ హరికృష్ణ గారు సాగర్ హాజరైనారు నూతన కార్యదర్శిగా ఎన్నికైన గట్ల సంతోష్ గారికి అభినందిస్తూ కమిటీ ఆమోదం తెలుపనైనది.

## చంద్రగ్రహణం ప్రభావం

**దుబ్బ రాజన్న ఆలయం మూసివేత**

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బ రాజన్న ఆలయం ను సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. ఆదివారం ఉదయం 11.25 గంటలకు స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం 12గంటలకు ఆలయాన్ని మూసివేశారు. సోమవారం గ్రహణ మోక్ష అనంతరం ఉదయం ఆలయ సంప్రోక్షణ, ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించి అనంతరం ఉదయం 8గంటల నుంచి భక్తులకు తిరిగి దర్శనాలకు అనుమతించనున్నట్లు ఆలయ ఈవో అనూష అర్చకులు తెలిపారు.

## శ్రీరామ టవర్స్ క్యాంపస్ లో వినాయక నిమజ్జనం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల పట్టణం లోని ధరూర్ క్యాంపు శ్రీరామ టవర్స్ క్యాంపస్ లో వినాయక నిమజ్జనం సందర్భంగా గణ నాథునికి పూజలు నిర్వహించి, లడ్డు వేలం లో రాంచందరావు, చంద్రమోళి, ఈశ్వర్, కొమురయ్య పాల్గొని 50116/ కైవసం చేసుకున్నారు. అనంతరం మహిళలు, యువకులు, పిల్లలు ఆటపాటలతో, డప్పుచాప్పులతో, కొలహాటలతో, నృత్యలతో అలరించి గణ నాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## హౌసింగ్ బోర్డ్ పార్క్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలో జగిత్యాల హౌసింగ్ బోర్డ్ పార్క్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం ఆకట్టుకుంది. ఈ వేలంలో స్థానిక కొయ్యడ రవీందర్ రెడ్డి మమత దంపతులు రూ. 31,116లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ ధన్వంతరి దేవాలయంలో పూర్ణిమ పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



భాద్రపద మాసం శుక్లపక్షం, పూర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ జరిగింది సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

**- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే**

**- రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్.**

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజం సరియైన దారిలో ఉండాలంటే ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" హాల్ లో జరిగిన "నేషన్ బిల్డర్ అవార్డు" ప్రధానోత్స వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోటరీ ముఖ్యంగా శాంతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే కాక, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకి కృషి చేస్తుందని అన్నారు. రోటరీ కార్యక్రమాల్లో భాగంగా విద్య, పర్యావరణ పరిరక్షణ, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో పనిచేస్తూ దాదాపు 220 దేశాలలో విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా సంస్థ అని, ఇటువంటి సంస్థ నుండి నేషన్ బిల్డర్ అవార్డు పొందటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని సూచించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన మరో అతిథి పూర్వ జిల్లా గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 36 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లబ్ అని రాష్ట్రంలోనే మొట్టమొదటి లింబ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన క్లబ్ అని ఈ క్లబ్ ద్వారా ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యుత్తమ సేవలందించిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నలుగురు వ్యక్తులకు కూడా ఒకేషనల్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు జక్కుల రవికుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్. చలపతిరావు, రోటరీ వోకేషనల్ డైరెక్టర్ పి. సుజాత, క్లబ్ ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్, సీనియర్ రోటరీ సభ్యులు అంకం పాపయ్య, రోటరీ సభ్యులు నాగరాజశేఖర్, ప్రసన్నకుమార్, పి. వెంకట్రామయ్య, పాతూరి. దుర్గారాణి, పోసాని. అరుణ, సిరిమళ్ళ. సత్యనారాయణ, పగడాల. సుధారాణి, అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేతకు సీఐటీయూ జిల్లా కమిటీ అశ్రు నివాళి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఉద్యమ నేత జియావుద్దీన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారిలు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అడవితల్లి బిడ్డలకు అత్యంత నాణ్యమయిన మెనూ అందించి, ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసి పిల్లలకు మంచి చదువును అందించడంలో టీచరుగా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు, చింతూరు మండలం గూడూరు మొదలుకొని, వీఆర్ పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారు పని చేసారు. పార్టీకి ఆడిటర్గా భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులుగా, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులుగా విశేష సేవలు అందించారు. ఏజెన్సీ విద్యార్థులకు అత్యంత ఆత్మీయుడు. ఆయన రిటైర్ అయ్యి స్వగ్రామం సుబ్లేడుకు వచ్చి ఉన్నారు. తిరుమలాయపాలెం పార్టీ మండల కార్యదర్శిగా, డివిజన్ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా కూడా పని చేశారు. ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత కూడా సుబ్లేడు గ్రామానికి వచ్చేసి అక్కడి నుండి మండలానికి డివిజన్ కు సేవలు అందించారు. ముక్కు సూటి మనిషి. నిజాయితీకి నిలువుటద్దం. తన బాధ్యతగా రెండు రోజుల క్రితం వరకు సోషల్ మీడియాలో కూడా ఇంటి వద్దనే ఉంటూ తన వంతు బాధ్యత నిర్వహించారు.. కామ్రేడ్ జియాయుద్దీన్ సార్ కు విప్లవ జోహార్లు అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు, నివాళి అర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఎస్ ఎం నబి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరిక్రిష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు నందిపాటి రమేష్ లు ఉన్నారు.

## ప్రభుత్వ ఖాజీ తొలగింపు

**- ఏఎస్‌జే జిల్లా ఛైర్మెన్ రజాక్ వెల్లడి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:



కొత్తగూడెంప్రభుత్వ ఖాజీగా విధులు నిర్వహిస్తున్న రషీద్ ఖాన్‌ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారి తొలగించినట్టు అహలే సున్నత్వల్ జమాత్ (ఏఎస్‌జే) జిల్లా ఛైర్మెన్ ఎంఏ రజాక్ తెలిపారు. ఆదివారం బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... కొత్తగూడెంకు చెందిన ప్రభుత్వ ఖాజీ రషీద్ ఖాన్ అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఏ ఎస్ జే సభ్యులు రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని , ఈ అంశం పై విచారణ జరిపి రషీద్ ఖాన్ ప్రవర్తన , ఇతరత్ర వ్యవహారాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండటం తో అవి నిజమేనని తేల్చి గత నెల 22న తొలగించినట్టు ఛైర్మెన్ తెలిపారు. ఇక నుండి అతను ముస్లిం సమాజంలో శుభకార్యాలు చేయుటకు గానీ, ఇమాంగా, ఖాజీగా , కుటుంబ వివాదలుపరిస్కరించుటకు గానీ అర్హుడు కాదని వివరించారు. ప్రభుత్వం కొత్త ఖాజీ నీ నియమించే వరకు శుభకార్యాలకు, ఇతర కార్యకలాపాలకు పాల్వంచ ఖాజీ నీ సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ జే సభ్యులు గౌస్ మొయినుద్దీన్, ఎస్ కే.కరీం ఖాద్రి, షమీము, అలీముద్దీన్, ఇమాముద్దీన్, హుస్సేన్, ముస్లిం మత పెద్దలు రఫీ, దావూద్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి లేదు

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొత్తగూడెం డివిజన్ భూ సమస్యలకు సంబంధించి కొత్తగూడెం ఆర్డిఓ ఆఫీస్ లో, భద్రాచలం డివిజన్ భూ సమస్యలు భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజలు తమ దరఖాస్తులు అందజేయాలని, వేరే ఇతర సమస్యలపై దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్ వర్డ్ సెక్షన్లో అందజేసి రసీదు పొందువచ్చని, వారు సంబంధిత అధికారులకు పంపిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఉండదని అని తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం

నార్కెట్పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 7

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికై అవార్డు అనుకున్న నార్కెట్ పల్లి మండలం తొండల్ వాయి గ్రామం ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న



రాంపల్లి రేణుక,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు శనివారం ప్రధానోపాధ్యాయులు, మాజీ సర్పంచ్ సుధాకర్ ల ఆధ్వర్యంలో ఆమెకు శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించి అభినందనలు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో సన్మానం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు పలువురు గ్రామ ప్రముఖులు జిల్లా ఉత్తమ అవార్డు రావడం పట్ల అభినందనలు తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ బెల్లి ఎర్ర గోపాల్, యువ నాయకులు చింత విక్రమ్, రాము ఉపాధ్యాయులు సత్తి రెడ్డి, ఆయేషా, విజయలక్ష్మి ,కృష్ణ, సైదులు రమాదేవి,రుక్సానా బేగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7

పలు కారణాలతో కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురిని నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదివారం పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు.నార్కెట్పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసహాయం అందజేశారు. మండలంలోని షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, నాయకులు నట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు,వడ్డే గోని నరసింహ, జాల సైదులు మంజుల, వడ్డె భూపాల్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్ కే సమ్మద్, వయాగ్రామాలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల మూసివేత

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 7

సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో మండలంలోని వివిధ ఆలయాలను మూసివేశారు. ప్రముఖ శైవ క్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, మండల కేంద్రంలోని పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, అదేవిధంగా గ్రామాల్లోని వివిధ ఆలయాలను కూడా చంద్రగ్రహణాను పురస్కరించుకొని మూసివేస్తున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం మహా నివేదన అనంతరం ఆలయాలను మూసివేశారు. తిరిగి సోమవారం సంప్రోక్షణ పూజల అనంతరం ఆలయాలు తెరుచుకుంటాయని అర్చకులు తెలిపారు. చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం నుండి భక్తులకు దర్శనం కల్పిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

## వినాయక నిమజ్జనంలో విషాదం

యువకుడి కంట్లోకి దూసుకెళ్లిన టపాకాయ.



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఆదివారం వినాయక నిమజ్జనంలో యువకుడి కంట్లోకి టపాకాయ దూసుకెళ్లి విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వినాయక నిమజ్జనంలో భాగంగా టపాకాయలు పేలుస్తుండగా..ఒక టపాకాయ పేలక పోవడంతో చిట్యాల అరవింద్ అనే యువకుడు పరిశీలిస్తుండగా..అట్టి టపాకాయ పేలి, కంట్లోకి నిప్పు దూసుకెళ్లగా తీవ్ర గాయాలై కుప్పకూలి పోయాడు.వెంటనే సదరు యువకుడిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా.. నాసిరకం టపాసుల వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతాయని, టపాకాయల విక్రయ దుకాణాలపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు వాపోతున్నారు.

## లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్ క్యాంపెనింగ్ విత్ స్టూడెంట్స్



**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 7** నకిరేకల్ లక్ష విత్తనాలు సేకరించి ఖాళీప్రదేశాలో చల్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని పరిరక్షిస్తుందని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విత్తన సేకరణ చేస్తున్నామని ఇప్పటివరకు పదివేల విత్తనాలు, సేకరించి చల్లామని ,మరో 5 వేల అల్ల నేరేడువిత్తనాలు సేకరించామని తెలియజేశారు. నల్లగొండ జిల్లాలో విద్యార్థులు,తల్లిదండ్రులు సేకరించి మాకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పేర్కొన్నారు. విత్తనాలు ఉంటే మా ప్రకృతి ప్రయాణం చరవాణి నంబర్ 8885771431 లో సంప్రదిస్తే మేము స్వయంగా వచ్చి తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డి మృతదేహానికి గుత్తా ఘన నివాళి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నర్సింహారెడ్డి



అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వేర్వేరుగా ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి నర్సింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, సీనియర్ నాయకులు పల్లపు బుద్దుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, కంచర్ల యాదగిరి రెడ్డి, మేడబోయిన శ్రీను, బోయ లక్ష్మయ్య, మందుగుల కుమార్ ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

మున్సిపల్ కమిషనర్ మోహన్.



**మెట్ పల్లి, ప్రభాతవార్త:** పట్టణంలో వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ఆదివారం విజయవంతంగా పూర్తి అయిందని,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో వట్టి వాగులో నిమజ్జనం ముగిసిందని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వినాయక మండపాల్లో తొమ్మిది రోజులపాటు భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకుని ఘనంగా నిమజ్జనం చేసారని పేర్కొన్నారు. ఇట్టి వినాయక నిమజ్జనం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పట్టణ ప్రజలకు,ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ నీత,డి.ఎస్.పి రాములు, సిఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ లకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.వినాయక మండపాల నిర్వాహకులు,ప్రజలందరి సహకారంతో,సమన్వయంతో గణేష్ నిమజ్జనం జరిగిందని, అందుకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కు,రెవెన్యూ డిపార్ట్మెంట్ కు,విద్యుత్తు డిపార్ట్మెంట్ కు,రవాణా శాఖకు, ఫిషర్ డిపార్ట్మెంట్ కు,వైద్య శాఖకు, ఫైర్ డిపార్ట్మెంట్ కు,ధన్యవాదాలు తెలిపారు.అలాగే పురపాలక సంఘంలో పనిచేసే ఉద్యోగులు 24 గంటలు అహర్నిశలు కృషిచేసి విధులు నిర్వహించి గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగటానికి ఇంజనీరింగ్ విభాగానికి,టౌన్ ప్లానింగ్ విభాగానికి,రెవెన్యూ విభాగానికి,శానిటేషన్ విభాగానికి, అకౌంట్స్ విభాగానికి,మెప్మా విభాగానికి,వాటర్ సప్లై సిబ్బందికి, వన మహోత్సవ సిబ్బందికి, పారిశుద్ధ్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## గ్రామ పాలన అధికారులకు సన్మానం



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఇటీవల గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన ఆత్మకూర్ గ్రామానికి చెందిన నేరేళ్ల సుచిత్ర,పుర్రె వినోద్ లను గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘ సభ్యులు,నాయకులు,పుర్రె దశరథం ఆధ్వర్యం లో ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసంద ర్భంగా పలువురు మాట్లాడుతూ..గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరిగి గ్రామానికి మంచిపేరు,సేవ చేసే విధంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. మాట్లాడుతూ.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్,నాయకులు పసుల సుమన్,కానకట్టు రాజశేఖర్, చౌటుపల్లి అంజయ్య పుర్రె అశోక్,నేరెళ్ళ ప్రభాకర్, నేరెళ్ళ లక్ష్మణ్, గంగుల బలరాం మూర్తి,పుర్రె లక్ష్మినర్సయ్య, రాసమెల్ల రాహుల్, లింబద్రి, మున్నా భాయ్, ఉమ్మడి నర్సయ్య,మైస రాకేష్,అదునాల నర్సయ్య, లక్ష్మీపతి,లింగారెడ్డి,కార్తీక్,పాలెపు సత్యనారాయణ, అంబటి ప్రవీణ్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఆలయం ద్వార బంధనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ఆలయ అర్చకులు ద్వార బంధనం చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు చేసిన ఈ ద్వార బంధనాన్ని సోమవారం సంప్రోక్షణాది పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 6 గంటలకు భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, మేల్ వార్డుల్లో అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడ సేవలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రతి రోగికి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్యాధికారి రజితను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు






## కరాటే కుంగ్ ఫూ పోటీల్లో మెరిసిన విజ్ఞాన్ విద్యానికేతన్ స్టూడెంట్లు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.కరీంనగర్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ షోలిన్ కుంగ్ ఫూ!!కరాటే స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో విద్యార్థుల సత్తా చాటారు.పలు విభాగాల్లో విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ (జిల్లెల్ల) విద్యార్థులు పాల్గొని గోల్డ్,సిల్వర్,బ్రౌంజ్ మెడల్స్ గెలుపొందారు.గోల్డ్ మెడల్స్ బర్ల సాయి ప్రభంజన్,ఇట్టిరెడ్డి సహస్ర,రేగుల సాయి,సిల్వర్ గంధం భార్గవ్,మల్లమారి జయంత్, గంధము దీప్తి,బ్రౌంజ్ బర్ల లోహిత, రేకుల సాహితీ,మల్లమారి అనీష్ లు సాధించారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మాస్టర్ పసుల బాలరాజు,విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ బొల్గం శ్రీనివాస్, ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.



## బాధిత కుటుంబాల పరామర్శ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వంతడుపుల గ్రామంలో గొడుగు సాయవ్వ,బిజుగ భూమయ్య, దాచారం గ్రామంలో బర్ల చంద్రయ్య,జక్కుల నవీన్ గత కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు.అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో కంచె మహేందర్,ఎల్లంకి శ్రీనివాస్,దండవేని రజనికాంత్,పిండి శ్రీనివాసరెడ్డి,కాట్నపెల్లి రవీందర్ రెడ్డి,గజ్జల శ్రీనివాస్,ఎలుక శాంసన్,గంగు నరేష్, మారవేణి.శ్రీశైలం,గజ్జల రాయమల్లు,సూదుల కిషన్,శ్రీరాముల రవీందర్,కొడిముంజ బాలయ్య,దాసరి యాదగిరి, కంచె స్వామి,బిట్ల ప్రణయ్, జక్కుల రామచంద్రం,బర్ల శ్రీనివాస్,బిజుగ రంజిత్, భీజుగా తిరుపతి, ఆంజనేయులు,ఆంజనేయులు,కొనేటి కనక లక్ష్మి, దూలం లక్ష్మి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో రోజు నిమజ్జనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో రెండో రోజు నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం భారీ విగ్రహాలనిమజ్జనం మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు. నిమజ్జనాన్ని త్వరగా ముగించుకోవాలని ఉదయం నుండి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే నిర్వాహకులకు సూచించారు. దాదాపు 480 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరిగేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## వినాయక నిమజ్జనాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు సిరిసిల్ల మానేరు తీరంలోని బ్రిడ్జి , ప్రేమ్ నగర్ లో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ బోటులో మానేరు నదిలో నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ స్వరూపారెడ్డి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో బొంకూర్ వాసి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఉన్న ఊర్లో ఉపాధి కరవై బ్రతుకుతెరువుకై దుబాయ్ కి వలస వెళ్ళిన మండలంలోని బొంకూరు గ్రామానికి చెందిన వలస కార్మికుడు గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు.దీంతో బొంకూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాంబారి స్వామి (52) గల్ఫ్ కార్మికుడు గత 15 సంవత్సరాలుగా దుబాయ్ దేశానికి వలస వెళుతున్నాడు.దుబాయ్ లోని జెబల్ అలీ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. శనివారం రోజు కంపెనీలో విధులు ముగించుకుని గది కి చేరుకున్న స్వామికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే హఠాన్మరణం చెందినట్లు మృతుడి మిత్రులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా ఇంకో మూడు నెలల్లో స్వగ్రామానికి వచ్చి స్థిరపడతానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఇంతలో ఇలాంటి ఘటన జరగటంతో కుటుంబ సభ్యులు శోక సంద్రం లో మునిగిపోయారు మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. స్వామి మృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తెప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## కొండమడుగులో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం

బీబీనగర్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):

కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెళ్లడానికి ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, నేటి యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని అన్నారు. అంబేద్కర్ తన జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత యువ సబర్మతి యూత్ సభ్యులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని యువ సబర్మతి యూత్ సభ్యులు పేర్కొన్నారు.గొల్లపల్లి మండల కేంద్రంలో యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు తోపాటు, గ్రామస్తులకు తైవాన్ జామ మొక్కలను యూత్ సభ్యులు పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షనే లక్ష్యంగా ఇంటింటికి చెట్టు ఉండాలన్న లక్ష్యంతో యూత్ సభ్యులు ఏల్పుల కృష్ణ హరి అందజేసిన 500 తైవాన్ జామ మొక్కలతో పాటు, వినాయకుడి ప్రసాదాన్ని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు, గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం వలన కాలుష్యాన్ని నివారించే స్వచ్ఛమైన గాలి పర్యావరణ సమతుల్యతను కాపాడి జీవన వైవిధ్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా యువ సబర్మతి యూత్ సభ్యులను తహశీల్దార్ ఎండి అబ్దుల్ మజీద్ అభినందించారు. యువత ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు పాల్గొన్నారు

## వైభవముగా గణపతి నిమజ్జోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణపతి నిమజ్జోత్సవం ఆదివారం రాత్రి గంభీరావుపేట వడల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగింది. తొమ్మిది రోజుల గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం గణపతి నిమజ్జోత్సవం కన్నుల పండుగ వగా సాగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరులను స్థానిక చెరువుల్లో నివజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ఆర్థిక చేయుత

వలిగొండ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త) :

కేంద్రంలో రామ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండప ఉత్సవ కమిటీ సభ్యులకు, మండలంలోని అప్పారెడ్డి పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ

# సేంద్రియ వ్యవసాయంతో మంచి దిగుబడి

## 13 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతి పాటిస్తున్న ఆదర్శ రైతు మిట్టపల్లి రామన్న.

జగిత్యాల ప్రభాతవార్త

బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఆదర్శ రైతు మిట్టపల్లి రామన్న గత 13 సంవత్సరాలుగా ఆర్గానిక్ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నరు. ఆర్గానిక్ పద్ధతులలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రామన్న గురించి తెలుసుకొని మహాత్మ జ్యోతిబా పూలే, కరీంనగర్ వ్యవసాయ విద్యాలయం విద్యార్థులు ఆదివారం బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో ఆర్గానిక్ పంటలపై అవగాహన పెంచుకునేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పంచగవ్య, బీజామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం , వర్మీ కంపోస్ట్ ఎరువులను ఎలా తయారు చేయాలో రామన్న విద్యార్థులకు చూపించారు. 13 సంవత్సరాలుగా రసాయన ఎరువులు




వాడకుండా కూరగాయలు, మామిడి, వరి పంట సాగు చేస్తున్నామన్నారు. దేశవాళీ ఆవులను పెంచుతూ భూసారం పెంచేందుకు కంపోస్టు ద్వారా ఎరువుల ఉత్పాదన, దేశీయ ఆవులను పెంచుతూ గోమూత్రం , పేడ ద్వారా మంచి దిగుబడి సాధిస్తున్నామన్నారు. విషతుల్యం కానీ పంటలు సాగు చేసేందుకు 13 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నామని ఆదర్శ రైతు రామన్న విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆహారం అంతా విషతుల్యం అవుతున్నదని మనిషి జీవించడానికి ఆరోగ్యానికి కాపాడుకోవడానికి ముఖ్యమైన ఆహారాన్ని సేంద్రీయ పద్ధతిలో పండించడం ద్వారానే ఆరోగ్యంగా ఉండగలమని రసాయనాలతో పండించిన పంటల వలన వింత రోగాలతో మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రకృతి మనకు ప్రసాదించిన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ పాటించేలా ప్రజలలో అవగాహన కల్పించాలని సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన కళాశాల విద్యార్థులు అవగాహన పెంచుకోవడం చాలా మంచి కార్యక్రమమని ఈరోజు వ్యవసాయ క్షేత్రంలో తెలుసుకున్న నేర్చుకున్న విషయాలను రైతులందరికీ తెలియజెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు రామన్న వ్యవసాయ క్షేత్రం లో అద్భుతమైన ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకుందామని ఇంత గొప్ప జ్ఞానాన్ని తమకు అవగాహన ద్వారా అందజేసినటువంటి ఆదర్శ రైతుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు శృతి, స్నేహలత, దీప్తి, ప్రణీత, శ్రావణి, హరిణి పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ఎస్ టి యు విన్నపం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,



ఇటీవల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులతో ప్రాథమిక పాఠశాలలో చాలా ఎస్జీటీ పోస్టులు ఖాళీ అయ్యాయని, వాటిని తాత్కాలికంగా వెంటనే స్థానిక అర్హత గల విద్యావంతులను విద్యావాలంటీర్ లుగా నియమించి భర్తీ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్( ఎస్ టి యు) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు . ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యారంగానికి ప్రాథమిక పాఠశాలలు మూలం కాబట్టి ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పరిగణన లోకి తీసుకోకుండా 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక హెడ్మాస్టర్, ఐదుగురు సబ్జెక్టు టీచర్లను నియమించాలని, వీలుకాని పక్షంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో అన్ని సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా స్థానిక విద్యా వాలంటీర్లతో నైనా భర్తీ చేయాలని వారు కోరారు. ఇటీవల జరిగిన పదోన్నతులలో జాయిన్ కాకుండా మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ పోస్టులను తర్వాతి అర్హత గల వారికి వెంటనే పదోన్నతి ప్రక్రియ చేపట్టి భర్తీ చేయాలన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి ఉత్తర్వులు పి.ఓ 2018 కంటే ముందు పాత ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన నియామకమైన వారిని బదిలీ ప్రక్రియ ద్వారా రానున్న నాలుగైదు సంవత్సరాలలో ఉపాధ్యాయులను వారి వారి స్వంత జిల్లాలకు పంపేలా శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు ..వారితో రాష్ట్ర కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ ఉన్నారు..

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గానికి ఘనంగా సన్మానం

## "అమారత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఎడ్యుకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో కార్యక్రమం

## మిల్లత్, మెరిటోరియస్ అవార్డ్స్ జ్ఞాపికలు అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని జగిత్యాల పట్టణానికి చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెరిటోరియస్ అవార్డులను అందజేశారు. జగిత్యాల పట్టణంలోని మదీనా గెస్ట్



హౌస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మెరిటోరియస్ అవార్డ్స్ ఫంక్షన్ లో భాగంగా జగిత్యాలకు చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో నాయకులు ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆముద లింగారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ అజామ్, జిల్లా ఈసీ సభ్యులు బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్లను శాలువా తో ఘనంగా సన్మానించి మెరిటోరియస్ అవార్డ్స్ జ్ఞాపికలను అందజేశారు. మొదట ఏడ్యూకేషన్ కమిటీ నాయకులు నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించి మిల్లత్ అవార్డ్స్ జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడ్యూకేషన్ కమిటీ అధ్యక్షులు యం. ఏ బారి, సెక్రటరీ మంజూర్, మునిమోద్దీన్, మసి ఒద్దీన్, అఫ్సర్, పట్వారి సాజీద్, అఖిల్, ఒద్దీన్ జావిద్, ఆదిల్ పటేల్, సజిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్ గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్ జెండర్స్ సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.



# జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్న గణేష్ నిమజ్జనోత్సవం

## నిమజ్జన సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,



జిల్లాలో వినాయక నిమజ్జన మహోత్సవం శాంతియుతంగా, భద్రతా పరంగా ఎటువంటి ఇబ్బందులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు . జగిత్యాల గల చింతకుంట చెరువు ఇమ్మర్షన్ పాయింట్ల వద్ద భద్రత ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుగుతుందని మొదటి రోజు నిమజ్జనోత్సవం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించడం జరిగిందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్ , ఎస్.ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ

హైదరాబాద్‌లో ఉంటూ గోదావరిఖని ఆసుపత్రి విధులు నిర్వహించే వైద్యులను తొలగించాలి.
ఎమ్మెల్యే వైద్యుల హాజరుపై విజిలెన్స్ విచారణ జరిపించండి.
ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌ను నియమించండి.
ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్.

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే పేషేంట్లకు అందించే వైద్యం కూడా నిర్లక్ష్యంగా అందిస్తూ వారి ప్రాణాలతో ఇక్కడి వైద్యులు చెలగాట మాడుతున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలను పట్టించుకోకుండా అధికారం ఉందనే అహంకారంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజాపాలన అంటే ఇదేనేమో అని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణను వైద్యాధికారులు సరిగా నిర్వహించకుండా హైదరాబాద్ ఉంటూ ఇక్కడ హాజరుపడుతూ నిర్వహణను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన సేవలు అందించే పరిస్థితి లేదని, ఇక్కడ పని చేసే వారు హైదరాబాద్‌లో ఉండడం వల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత జరుగుతున్నా




స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా అధికారం ఉందనే అహంకారంతో ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారని, ముఖ్యంగా సూపరిండెంట్‌కి, ప్రిన్సిపాల్ కే వత్తాసు పలకడాన్ని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రి నిర్వహణను మెరుగు పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని, మెడికల్ సూపరింటెండెంట్‌ను నియమించాలని, హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్‌లను తొలగించాలని, అస్పత్రిలో లేని వైద్యులు హాజరు వేసుకోవడం పట్ల దాని పై విజిలెన్స్ విచారణ చేపించాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానికంగా ఉండే వారిని మాత్రమే వైద్యులను నియమించాలని, రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఆందోళన తప్పవని దినేష్ హెచ్చరించారు.

## ఆరోగ్య మిత్ర కుటుంబాన్ని పరామర్శ

రాజీవ్ హెల్త్ కేర్ ట్రస్ట్ రూ. 1 లక్ష పది వేలు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గాలి పెల్లి ఆంజనేయులు అనే ఆరోగ్య మిత్ర ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి ఆంజనేయులు పెద్దకర్మ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, అధికారులు, ఫీల్ స్టాప్, డిసీలు, డిఎం లు టీం లీడర్లు అందరు కలిసి మృతి చెందిన ఆరోగ్యశ్రీ మిత్ర ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1 లక్ష పదివేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఆంజనేయులు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా మేమున్నామంటూ వారు అరోస కల్పించారు. ముందుగా మృతి చెందిన ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ డాక్టర్. బి.నరేష్, ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్స్, మేనేజర్లు ఆరోగ్య మిత్రలు, పాల్గొన్నారు.

## ఛత్రపతి శంభాజీ మహారాజ్ యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక


పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని లక్ష్మీనగర్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ యూత్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా కొనసాగించేందుకు సహకరించిన కాలనీవాసులకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా పోరండ్ల పరమేశ్వర్, అధ్యక్షులుగా నేదునూరి ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా మహేష్ ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులుగా మంద మహేష్, పోరండ్ల బాలాజీ, దోమకొండ శ్రీకాంత్, మంద అభినయ్, కొమిరిశెట్టి ప్రేమ్ కుమార్, చంద్రగిరి మురళి, కొమరవెళ్ళి కార్తీక్, కోశాధికారిగా పొరండ్ల వివేకానంద్ ప్రచార కార్యదర్శులు గా ఆసంపల్లి రఘు మోహన్, సలహదారులుగా మంద సంపత్, గాదెల చొక్కయ్య, కమిట్ మెంబర్స్‌గా ఆమంద రాజయ్య, నిడదవోలు రాంబాబు, పల్లెర్ల సురేష్, పులి ఓంకార్, రాంనేని రాజేష్, ఐరెడ్డి వెంకటరెడ్డి, గుర్రాల రాజు, అప్పాల సత్యనారాయణ, ఫల్లాల వెంకన్న, రౌతు రాజయ్య, కొరవేణి శ్రీనివాస్, కూరాజ్ భూమయ్య, కొమిరిశెట్టి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీవాసులతోపాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

రూ.55 వేలు ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి అంజనేయులు అనే యువకుడు ఇటీవల మృతి చెందాడు. ఆదివారం తన చిన్ననాటి బాల్యమిత్రులు 2000-01 సంవత్సరం పదవతరగతి బ్యాచ్ బాల్య మిత్రులు మృతుడి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి, రూ. 55 వేల ఆర్థిక సహాయాన్ని అతని కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తన మిత్రుడు ఆంజనేయులు అతి చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. బాల్య మిత్రులతో అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రుల బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన గాయత్రి విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జాతీయ స్థాయి బాక్సింగ్‌లో పెద్దపల్లి లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థి సత్తా చాటాడు. పిజి సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ పంజాబ్‌లో ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బటిన్న గురుకాశీ యూనివర్సిటీలో జరిగిన బాక్సింగ్ 80 86 కేజీల విభాగంలో శాతవాహన యూనివర్సిటీ తరపు న ప్రాతినిధ్యం వహించి, జాతీయ స్థాయిలో పతకం సాధించాడు. క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా, క్రీడా రంగాలలో స్ఫూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. ఈ విజయాన్ని సాధించినందుకు విద్యార్థిని కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

తహసీల్దార్ ఎం రమేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం లో ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం కలెక్టర్ ఆదేశాల మేరకు గత ఆగస్టు నెల 18వ తేదీ నుండి ప్రతి సోమవారం రోజున ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు (ప్రభుత్వ సెలవు రోజుమినహా)మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎం రమేష్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు అవుతారని, శాఖాపర సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అర్జీలు స్వీకరించబడతాయని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరుతున్నారు. చిగురుమామిడి లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి మాత్రం తహసీల్దార్, ఎంపీడీఓ హాజరు కాకుండా కరీంనగర్ కలెక్టరెట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిసింది.

## సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడుగా లింగంపల్లి కృష్ణారెడ్డి

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని కాచాపూర్ గ్రామ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీని సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికను నిర్వహించారు. దేవాలయం అధ్యక్షునిగా లింగంపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలువేరు మల్లేష్, కోశాధికారిగా ఇనుకొండ తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గట్టు నాగరాజ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కోసం తనవంతుగా కృషి చేస్తానని, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తానని, సేవ దృక్పథంతో ఎల్లప్పుడూ అహర్నిశలు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీధర్, నాంపల్లి శ్రీధర్, ఇరుమల్ల లక్ష్మారెడ్డి, లింగంపల్లి రఘురాం రెడ్డి, భామల్లపల్లి రమేష్ , చాడ ప్రకాష్ , అబ్బో హనుమంత రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

శంకరపట్నం, ప్రభాతవార్త:



మహిళ అదృశ్యమైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన పూదరి స్వర్ణలత 20 గత తేదీ 22.08 2025 రోజున ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదని మహిళా తండ్రి పూరి సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9963239915, 8712670774 నెంబర్ కి తెలుపగలరని మనవి.

## మహాశక్తి దేవాలయం మూసివేత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మహాశక్తి దేవాలయం ఆదివారం ఉదయం అమ్మవార్లకు నివేదన అనంతరం ఆలయ అర్చకులు మూసివేశారు. సోమవారం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 6 గంటల నుండి దర్శనాలకు అనుమతి ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వీణవంకలో యూరియా కై బారులు తీరిన రైతులు...

### -- తన ఖాతాదారులకు పంపిణీ చేసిన యజమాని

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఎరువుల దుకాణానికి శనివారం



సాయంత్రం 200 బస్తాల యూరియా రాగా షాప్ యజమాని మల్లారెడ్డి వరుసలో నిలబడ్డవారికి టోకెన్ ద్వారా పంపిణి చేశారు. మరిన్ని బస్తాలు ఉన్నాయని రైతులు షాపు యజమాని మల్లారెడ్డి తో వాగ్వాదానికి దిగడంతో ఖాతాదారులకు ఇస్తావని ప్రశ్నించడంతో చేసేది లేక వెళ్ళిపోయారు.

## కనకదుర్గ యూత్ అసోసియేషన్ దేవి శరన్నవరాత్రి ఉత్సవ నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కనకదుర్గ యూత్ అసోసియేషన్ దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి గూడూరు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యవర్గంలో



అధ్యక్షులుగా నరిగే రాజు, ఉపాధ్యక్షుడిగా గాజుల నరేష్‌లు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా కుమ్మరి ప్రశాంత్, గాలిబు శివ, ఉప్పు శివరాజు లు బాధ్యతలు చేపట్టనున్నారు. కోశాధికారిగా బయగాని సుమంత్, కార్యదర్శులుగా చల్లూరి పృద్విరాజ్, అవునూరి రంజిత్, గుడికందుల శ్రీను, కార్యవర్గ సభ్యులుగా ఉప్పుల అరుణ్, మామిడిశెట్టి ధనుంజయ్, బీరకుంట్ల రాకేష్, పొన్నం రాజు, బాషబోయిన అఖిల్, సహదారులుగా పాక తిరుపతిరాజ్, గాలిబు రజనీకాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరిగే రాజు మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ సభ్యులు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ధ్యాన గురువు చింత అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని రాధాస్వామి సత్సంగ్ లో పిరమిడ్ సొసైటి ఆధ్వర్యంలో పౌర్ణమి ధ్యాన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు అన్ని విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ధ్యానం చేయవచ్చని, నిత్యం ధ్యాన సాధన చేయడంతో రోగాలు దరిచేరవని, ఒత్తిడి తగ్గి, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, మనల్ని మనం తెలుసుకోవడమే ధ్యానమని తెలిపారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు అనిల్ ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మురికి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దాతృత్వం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మనిషికి ఎన్నో ఆస్తులు, అంతస్తులు ఉండవచ్చు.... అపారమైన సంపద, అధికారం, కీర్తి ప్రతిష్టలు ఉండవచ్చు.... కానీ వీటన్నిటినీ మించి మనిషికి అత్యంత విలువైన ఆభరణం ఏదైనా ఉందంటే అది మంచి మనసు మాత్రమే.... మంచి మనసు అంటే కేవలం ఇతరులకు సహాయం చేయడమే



కాదు.... అది ఒక వ్యక్తి ఆలోచనలు.... మాటలు.... చేతలలో కనిపించే ఒక ఉన్నతమైన లక్షణం... ఇదే కోవకు చెందిన వాడు.... ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్.... వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆర్థిక సహాయం అందించగా ఆదివారం దానిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఇమ్మడి దయాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ లు అందజేసి బల్మూరి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబ పరిస్థితిని అరవింద్ బల్మూరి వెంకట్ కు తెలియజేయగా ఆయన స్పందించి ఆర్థిక సహాయం పంపించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్, కాట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు, నాగరాజు, సురేందర్, అమర్, కాంగ్రెస్ నాయకులు ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన ర్యాలీ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా యోగా మిత్రులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పురవీధులలో ప్లే కార్డులు పట్టుకొని




అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ జాతీయ నేతదాన పక్షోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నేత్రదానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించుటకై వీధి వీధినా ర్యాలీ నిర్వహించారు. నేత్రదానం చేసి అంధుల జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన సూచించారు.

## రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి భూమిపై దౌర్జన్యం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 7 (ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి విజయ భూపాల్ తన వారసత్వ భూమిపై దౌర్జన్యం జరుగుతోందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన కుమారులు అమెరికా, ఆస్ట్రేలియా, ఉద్యోగాల్లో ఉండడం వల్ల ఎక్కువకాలం వారి వద్ద ఉంటున్నానని, ఈ లోపాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది భూమిని అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులో ప్రతాపని గంగాధర్, అతని తమ్ముడు సత్యనారాయణ, ఆక్రమణకు పాల్పడుతున్నారని, నాపై మా కౌలు రైతు జక్కుల లింగయ్య పై భూ వివాదం పై కోర్టులో దావా వేశారని తరువాత దానిని వారిష్టానుసారంగా రద్దు చేసుకున్నారు. అయినప్పటికీ తిరిగి అదే వ్యక్తులు భూమిపై కన్నేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న మధ్యాహ్న సమయంలో తన స్వాధీనంలో ఉన్న సర్వే నెంబర్ 186లోని 6 ఎకరాలు 20 గుంటల భూమిలో పులిపలుపుల సుధాకర్ తండ్రి సత్యం అక్రమంగా ట్రాక్టర్ తో చొరబడి దున్నేశాడని ఆయన ఫిర్యాదులో వివరించారు. ఇది న్యాయ విరుద్ధమని, చట్టాన్ని పక్కనబెట్టి తమ భూమిని దోచుకోవడానికి జరుగుతున్న ఈ దౌర్జన్యాలను గమనించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.




## మున్సిపాలిటీకి వచ్చిన మూడు కోట్ల నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి..

### అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్యమా..?

### వరద కాల్వ సమస్యను పరిష్కరించడంలో విఫలం.. బిజెపి నాయకులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఇంటి పన్ను వసూళ్లలో మొదటిస్థానం సాధించి, మూడుకోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పెషల్ గ్రాంట్‌గా నిధులు వచ్చినప్పటికి లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారని, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీకి కేటాయించిన మూడు కోట్ల నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. ఆదివారం లోతట్టు ప్రాంతమైన అంబేద్కర్ కాలనీని బిజెపి పట్టణ అధ్యక్షులు



కొలకాని రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఇంటి పన్నులు ముందస్తుగానే వసూలు చేసిన ఆ నిధులు ఈ పేద ప్రజలపై ఖర్చు చేయడానికి ఇంత నిర్లక్ష్యమా..? అని వారు ప్రశ్నించారు. ఇంటి పన్ను వసూళ్లల్లో జమ్మికుంట రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు స్పెషల్ గ్రాంట్ ద్వారా మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినప్పటికి



ఎందుకు వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే మున్సిపల్ అధికారులు మూడు కోట్ల నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని, ప్రజలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేసారు. గత మూడు నెలలుగా భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్ని నిరసనలు చేసిన మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన మున్సిపల్ అధికారులలో చలనం లేదని వారు ఎద్దేవ చేసారు. తక్షణమే మున్సిపల్ అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరుపున డిమాండ్ చేసారు. లేని పక్షంలో స్థానిక ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యనరకమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, గిరవేన విజేందర్, ఉడ్గుల మహేందర్, వేముల జగన్, చందు, ఆకుల పోచయ్య, శంకర్, విజయ్‌లతో పాటు కాలనీ వాసులు లక్ష్మి, సులోచన, అశ్విని, శోభలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గర్భవతిని చేసి చంపుతానని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుర్మిండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మ బలికి గర్భవతిని చేసి, పెళ్లి చేసుకోవాలని అడుగగా చంపుతానని బెదిరించినందున బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

# వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వరంగల్ నగరంలో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని బిఎంఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మెరుగైన వైద్యం కొరకు నిరంతరం అవిశ్రాంతమైన పోరాటం చేస్తూ కార్మికుల వైద్యం, సంక్షేమం,పరిశ్రమ ప్రగతికి సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) యూనియన్ మాత్రమే ముందుంటుందన్నారు.గత 5 సంవత్సరాలుగా సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం కోసం బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తున్న విషయం కార్మికులకు తెలుసునని, యూనియన్ నిరంతర కృషి ఫలితంగా కోల్ ఇండియా రాంచీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం స్వయంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి నిర్మాణం ప్రారంభించారని,సింగరేణి కార్మికుల ఆరోగ్యం, మెరుగైన వైద్యం అందించుటకు సింగరేణి సంస్థలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ చేసిన పోరాట ఫలితమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు చర్యలు అని అన్నారు.ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు.అయితే సింగరేణి 6 జిల్లాలలో విస్తరించి ఉన్నదని,కోల్‌బెల్ట్ ప్రాంతం నుండి మెరుగైన వైద్యం కొరకు కార్మికులను హైదరాబాద్‌కు తరలించడానికి 6 నుంచి 7గంట లు పడుతుందని,సమయాభావం వలన అనేక మంది కార్మికులు మార్గ మధ్యంలోనే ప్రాణాలు వదిలారని తెలిపారు.గని ప్రమాదాలు, గుండె పోటు,బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని,మెరుగైన వైద్యం అందుబాటులో ఉండుటకు అనువైననగరం వరంగల్ - హనుమకొండ భౌగోళికంగా భూపాలపల్లి , రామగుండం, శ్రీరాంపూర్,మందమర్రి, బెల్లంపల్లి, కొత్తగూడెం వంటి ప్రధాన మైనింగ్ ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందని, కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మాదాసి రవీందర్,ఆకుల హరిణ్,వడ్డెపల్లి కుమారస్వామి,మేడ రామ్మూర్తి,ఎల్లావుల కోటయ్య, తాట్ల లక్ష్మయ్య,నీలం శ్రీనివాస్, దొంతుల కుమారస్వామి తదితరులున్నారు.

# కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించాలి

**చట్టబద్ధ హక్కులు వర్తింపజేయాలి**

**అక్టోబర్ 6న కలెక్టరేట్ల వద్ద ఆందోళనలకు పిలుపు**

**విజయవంతం ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు విజయవంతం అయ్యిందని నాయకులు తెలిపారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభోపన్యాసం చేయగా, ముఖ్య వక్తగా ఐఎఫ్‌టియు జాతీయ నాయకుడు, కర్ణాటకలో న్యాయవాది బాలన్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత, అపాయింట్మెంట్ నుండి రిటైర్డ్ అయ్యే వరకు కూడా పని భద్రత లేదని, పర్మనెంట్ కార్మికులు పొందే చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు లేవని,వాటి కోసం దేశవ్యాప్తంగా దశాబ్దాల తరబడి సమర శీలమైన పోరాటాలు కొనసాగుతున్నాయని,కార్మిక ఉద్యమాల ఎడల పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు.నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికులను పెట్టబడి దారులకు కట్టు బానిసలుగా చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్మికవర్గ పోరాటాలతో మాత్రమే మన హక్కులు, సౌకర్యాలు, వేతనాలు సాధించబడుతాయని,అందుకోసం కార్మికవర్గం బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షత వహించగా, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, జాతీయ నాయకులు ప్రతాప్, భారతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎ.వెంకన్న, వై.గీత, జి.నాగయ్య, దాసు, శివబాబు, చిలుక శంకర్ అన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ రంగాల అనుబంధ సంఘాల కార్మికులు 600 మందికి పైగా పాల్గొన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ గాదె సుధాకర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ అన్నారు. అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన 100 రేషన్ కార్డులను ఇంటింటికి వెళ్లి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. గత పదేళ్లలో ఏనాడు ఒక్క నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అర్హులైన కుటుంబాలకు రేషన్‌కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మహేందర్, ఐలవేణి అనసూర్య, మర్రి రాజ్ కుమార్, బరిగెల భీమయ్య, బరిగెల సతీష్, కనకయ్య, రైల్లా సాగర్, ఐలవేణి నగేష్, సొల్లు పోచం, గెల్లు కొమురయ్య, శ్రీరాముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల అభిప్రాయ సేకరణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**




సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్, సిహెచ్‌పిలో సొంతింటి కల అభిప్రాయ సేకరణ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బుధవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు కావాలా ? కొత్త క్వార్టర్స్ కావాలా ? అనే విషయంపై సింగరేణి కార్మికులతో ఈనెల 11, 12 తేదీన బ్యాలెట్ ఓటింగ్ ద్వారా సింగరేణి వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు పాల్గొని తమ అభిప్రాయాల ఓటింగ్ ద్వారా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్, ఉల్లి మొగిలి, సంపత్, వెంకన్న, నర్ర సాంబరావు, లక్ష్మిరాజం, రాజేందర్, వెంకట నర్సయ్య, సంతోష్, మహేందర్, తిరుపతి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

# ఇద్దరి అందులకు వెలుగులు ప్రసాదించిన మాధవరెడ్డి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రానికి చెందిన ముష్కల మాధవరెడ్డి (80) అనే వ్యవసాయ రైతు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు.మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతని అల్లుడు బైరెడ్డి సంజీవరెడ్డి మాధవి,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి అవగాహన కల్పించగా స్పందించిన మనుముడు శ్రీకాంత్ రెడ్డితన అక్క, బావ శ్రీనిజ గాంధీ ద్వారా కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు భీష్మాచారి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషి యన్ ప్రదీప్‌నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు.నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని కూతురు మాధవి అల్లుడు సంజీవరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నీరజ గాంధీ నేత్రదానానికి సహకరించిన భాస్కర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తిరుపతి రెడ్డి లకు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్,జాతీయ కార్యదర్శి భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు, ఓదెల మండల అధ్యక్షులు కొంద్ర వేణు క్యాతం మల్లేశం క్యాతం వెంకటేశ్వర్లు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మేర్గు.సారంగంఅల్లం సతీష్ తదితరులు అభినందించారు.

# ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం మూసివేత

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాన్ని అర్చకులు ఆలయ అధికారులు ఆదివారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు దేవాలయాన్ని మూసివేశారు సూర్యగ్రహణం ముగిసిన అనంతరం తిరిగి సోమవారం ఉదయం అర్చకులు సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం 9 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం ప్రారంభమవుతుందని భక్తులు ఆలయ సిబ్బందికి సహకరించాలని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు.

# ఈ నెల 10న రాష్ట్ర స్థాయివ్యాస రచన పోటీలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంకటస్వామి, 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత ప్రవేశంతో ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి పాఠశాల స్థాయి విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశం ఉంటుందని, అలాగే ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అనే అంశంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న ఉదయం 11నుండి11.45 నిమిషాల వరకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు వెల్లడిరచారు. అయితే విద్యార్థి వ్యాసరచనలో కేవలం ఒక్కసారి మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మొదటి మూడు ఉత్తమ పత్రాలు ఆపై స్థాయికి పంపబడతాయని, పోటీలలోని అన్ని అంశంలలో తుది నిర్ణయం నిర్వాహకులదేనని నూక రమేష్ స్పష్టం చేశారు.

## ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోడీ ప్రభుత్వం తీసుకుంది.

బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్

**చొప్పదండి ప్రభాతవార్త,** నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. మండల శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ చిత్రపట పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద



గట్టయ్య, బిజెపి మాజీ మండలధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, బైరగోని గిట్టు గౌడ్, ఊ కంటి నరసింహారెడ్డి, రామగిరి శ్రీనివాస్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, సాదుల రమేష్ ,కుక్కల అంజయ్య, దయ్యాల శేఖర్, దామెర హరినాథ్ రెడ్డి, గంటల రామచంద్ర రెడ్డి, గంగారెడ్డి, గుంట ఐలయ్య, మడ్డి పరుశ రాములు, చొప్పదండి సురేష్, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు వారి క్షేమ సమాచారం తెలుసుకోవడంతో పాటు ఇటీవల వెదురుగట్ట గ్రామంలో పాము కాటుతో మృతి చెందిన చిన్నారి దీప్తిక కుటుంబ సభ్యులను, పట్టణానికి చెందిన మైనారిటీ నాయకులు మహమ్మద్ చాంద్ పాషా తల్లిగారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం చాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంకిడి మాధవరెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ ప్రెసిడెంట్ విజనపురం చందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం నాయకులు కొట్టె అశోక్ గుర్రం రాజేందర్రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మొదటి వేతనం ఆలయ అభివృద్ధికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక యువకుడు తనకు ఉద్యోగం రావడంతో నమ్ముకున్న దైవానికి తన మొదటి నెల జీతాన్ని విరాళంగా అందజేసి భక్తుని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన కళ్యాణపు జమున రాములు దంపతుల కుమారుడు కళ్యాణపు చంద్రశేఖర్ 2022 లో అగ్నిమాపక శాఖలో నోటిఫికేషన్ రావడంతో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మొక్కును మొక్కుకున్నారు తాను అనుకున్న ప్రకారం అగ్నిమాపక శాఖలో ఉద్యోగం రావడంతో తన మొదటి నెల వేతనాన్ని కళ్యాణపు చంద్రశేఖర్ హిమశ్రీ దంపతులు శ్రీ వెంకటేశ్వర ఆలయఅర్చకులకు 40 వేల ఒక్క రూపాయి నగదును ఆలయానికి ఆలయ గుట్ట కింది నుండి పై వరకు పైప్ లైన్ వేయుటకు నగదు రూపంలో తన తల్లిదండ్రుల చేత అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బైరి కృష్ణమూర్తి వారికి ఆశీర్వచనాలను అందజేశారు మరింత ఉన్నతులుగా ఎదగాలని దీవించారు.

## విశ్రాంత నవోదయ ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ మంగతాయారు పదవి విరమణ చేయగా నవోదయ విద్యాలయ సమితి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ మేరకు జే ఎన్ వి సి అలుముని ప్రధాన కార్యదర్శి మధు కృష్ణ ఆధ్వర్యంలో విశ్రాంతప్రిన్సిపాల్ మంగ తాయారు రాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ సమితికి అందించిన సేవలను కొని యాడారు ఎందరో జీవితాలకు బంగారు బాటలు వేసిన గురువు మంగ తాయారు అని సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె శ్రీనివాసరావు మధు కృష్ణ బి నవీన్ కుమార్ జె రఘు శ్యాం సుందర్ కల్లపల్లి రత్నయ్య పెంచికల సత్యనారాయణ పాల్గొన్నారు

## మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా సంబోజీ సునీల్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన సంబోజీ సునీల్ తెలంగాణ మాల మహానాడు చొప్ప దండి పట్టణ అధ్యక్షుడిగా నియామకం అయ్యారు .మాల మహానాడు రాష్ట్రీయ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు కాద శంకర్ నియామకపు చేసి చొప్పదండి తెలంగాణ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సంబోజి సునీల్ మాల సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాద శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కునుమల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు అమ్మవారికి పాలాభిషేకం అభిషేకాలు నిర్వహించి భక్తులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు ఉంజాల్ సేవ నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు

## వృద్ధుల అనాధ ఆశ్రమానికి చేయూత

**రామడుగు ప్రభాతవార్త,** రామడుగు మండలం వెలిచాల గ్రామం లో నీ స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమానికి చేయూతను అందించారు ఈ మేరకు వీణవంక మండల ఎంపీడీవో మెరుగు శ్రీధర్ కుమారుడు అమర్నాథ్ ఆశ్రమాన్ని సందర్శించి అనాధ వృద్ధులతో ముచ్చటించి వారికి కావలసిన రెండు బెడ్స్ 50 కిలోల బియ్యంఅందించారు వీణవంక మండల ఎంపీడీవో మెరుగు శ్రీధర్ ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని పలువురు వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాకులు మంచికట్ల శ్రీనివాస్ అభినందించారు

## చాకుంటా మాజీ సర్పంచ్ గంగిడి మాధవరెడ్డి మృతి


చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని చాగుంట గ్రామ మాజీ సర్పంచ్ గంగిడి మాధవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు మాజీ శాసనసభ్యులు సంఖ్యల శంకర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

మల్యాల ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలలో ఒకటైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని చంద్రగ్రహణం మూలంగా ఆదివారం మధ్యాహ్నం 12:30 కి మూసివేశారు , ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారికి నివేదన కార్యక్రమాల నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన ద్వారాలను మూసివేశారు, తిరిగి సోమవారం 7:30 కి సంప్రోక్షణ ప్రత్యేక పూజలు అనంతరం ఆలయాన్ని తెరుస్తామని పేర్కొన్నారు

## గంగాధర తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రజిత తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం1.30గంటలవరకు కొనసాగుతుందని. ఈ కార్యక్రమంలో మండల అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

మానేర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని , రూ. 240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని ,అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని



తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగుల పాటి కృష్ణ దేవరావు, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓనం పండుగ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఓనం పండుగను చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి, మై గిఫ్ట్ రూపశిల్పి పేరుక రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,పంజాబ్ రాష్ట్రంలో డేరింగ్ సైనికుల తో కలసి మై గిఫ్ట్ రూప శిల్పి, ప్రముఖ కవి, అనువాదకుడు, డా. పెరుక రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా డాక్టర్ పెరుక రాజు మాట్లాడుతూ మహాబలిచక్రవర్తి కాలం స్వర్ణయుగమని, ఆయనను స్మరించుకోవడానికి ఓనం జరుపుకుంటారన్నారు, ప్రజలను ఎంతో ప్రేమించిన మహాబలి సంవత్సరానికి ఒక్కసారి భూమికి వస్తాడని నమ్మకం. ఆయన పరిపాలనలోని సమానత్వం, సంతోషం, శ్రేయస్సును గుర్తుచేసుకోవడమే ఈ పండుగ. మన సంప్రదాయ సంస్కృతులను కాపాడుకోవడం కోసం ఇలాంటి పండుగలు జరుపుకుంటున్నామన్నారు,నేటి యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు, ఓనం



పండుగ మన పూర్వీకుల స్మృతులను నిలుపుకునే సందర్భం తో పాటు ఐక్యత, స్నేహబంధం, సాంస్కృతిక విలువలను మనం ఈ ఉత్సవాల ద్వారా ప్రదర్శించాలన్నారు, పది రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో ప్రతి ఒక్కరూ సంతోషంగా పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, జవానులు పాల్గొన్నారు. . కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులను ప్రధానం చేశారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్

. అధికారుల పరిరక్షణ కరువు..

ప్రభాతవార్త ప్రభాతవార్త

రాజుల పైస రాళ్లపాలు అన్నట్టు కల్వాటు మరమ్మత్ కు నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ అలంకరణ ప్రయంగా పనులు చేపడుతూ ఉన్నాడుఅని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాలుకార్ బాలాజీ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూసిరిసిల్ల కొనరావుపేట ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న కల్వట్లను ఒర్రెలను శుభ్రం చేసే కాంటాక్ట్ లో భాగంగా సదరు కాంట్రాక్టర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సిమెంటు దిమ్మెలను డ్యామేజ్ చేస్తూ పైపైన పనులు చేస్తూ ఇష్టానుసారంగా రోడ్డు పక్కనే శుభ్రం చేసి ఒర్రెలను అలాగే వదిలి వేయడం జరుగుతుంది అలాగే శుభ్రం చేసిన చెత్తను పక్కనా ఉన్న పొలాలలో అనడం వలన రైతులకు ఇబ్బంది పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఇట్టి పనులను



నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పనులు త్వరగా పూర్తయ్యేలా అయ్యేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల , సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి గౌడ్, లంబ వేణు, తాళ్ల పెల్లి సుమన్, తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతులకు మారని తిప్పలు



రుద్రంగి ప్రభాతవార్త:

యూరియా కోసం రైతులకు మారని తిప్పలు.. రుద్రంగి మండల కేంద్రంలోని ఆదివారం రైతు వేదిక వద్ద రైతులు యూరియా కోసం ఆందోళన.ఒక బస్తా యూరియా కోసం రైతులు పొద్దంతా క్యూలో నిలబడితే ఆ రైతులకు ధర చూసి షాక్ అవుతున్నారు. సొసైటి, ఆగ్రోస్, గ్రోమోర్ కేంద్రాల వద్ద ఒక యూరియా బస్తా కు 270 రూపాయలు తీసుకుంటే ఐకేపి సెంటర్ నిర్వహకులు మాత్రం 290 రూపాయాలు తీసుకుంటున్నారు. ఇదేంది అని రైతులు ప్రశ్నిస్తే మాకు లారీలకు, గోదాం కిరాయిలకు ఎవరు ఇస్తారు అందుకే 20 రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నామని సమాదానం ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇంతకు ముందులాగా ఆగ్రోస్ కాని, సొసైటి కేంద్రాలకు ఎందుకు ఇస్తలేరు, ఒక బస్తా యూరియా కోసం రెండు రోజులు లైన్ లో ఉండవలసి వస్తుందని రైతులు మండిపడుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో క్యూలో నిలబడి ఒక బస్తా యూరియా తీసుకుంటే బస్తాకు 20 రూపాయల చొప్పున అదనంగా తీసుకొని రైతులు ఐకేపి కేంద్ర నిర్వాహకులు నిండా ముంచుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైన ఐకేపి కేంద్ర నిర్వాహకుల ఆగడాలను ఆపాలని రైతులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

వార్త కొనరావు పేకొనరావు పేట



మండల లోని కొండాపూర్ మల్కాపేట నిమ్మ పెల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధితుల కుటుంబ సభ్యులను ఆదివారం బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, రత్నాకర్, శివతేజ రావు మందాల శ్రీనివాస్, ప్రతాపరెడ్డి యాస రాజం, ఆరె మహేందర్ దొంతర వేణి శ్రీనివాస్ కదిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్

చందుర్తి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



చందుర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎడ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం స్థానిక పెద్దమ్మ ఆలయంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల బాబు, ఎన్నారై మోతే బాబు ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులుగా మ్నట్క నారాయణ, క్యాషియర్ గా మట్కాం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గ్రామ ప్రభాకర్ డైరెక్టర్లు గా పల్ల దేవయ్య, మోతె శివకుమార్, ఎడ్ల దేవరాజు, గామ అంజయ్య,పల్ల తిరుపతి ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘ సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు, ముదిరాజ్ ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామన్నారు, నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోచమ్మ కుంట బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు

.రుద్రంగి ప్రభాతవార్త:రుద్రంగి మండల కేంద్రంలో పోచమ్మ కుంట వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ఆసక్తితో బతుకమ్మ తెప్ప నిర్మాణనికి ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు పంపించగా తక్షణమే స్పందిచిన కలెక్టర్ పోచమ్మ కుంట వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణం కోసం మొత్తం రూ.5 లక్షల నిధుల మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బతుకమ్మ తెప్ప నిర్మాణనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

## వేములవాడలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఎద్దండి రాజు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి కి స్వామి వారి పేరు మీద అన్నదానం ఇలాగానే కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో దూలం భూమేష్ గౌడ్ బొడిగేదేవ రాజు వేముల సతీష్ దూలం శ్రీనివాస్ గౌడ్ సంకుర్తి శేఖర్ సత్యం గౌడ్ సాయిరాం హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రుద్రంగిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాతవార్త:రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల గల్ఫ్ నుంచి వచ్చి అనారోగ్యానికి గురై మృతి చెందిన పరంకుశం విఠల్ కుమారుడు శేషాద్రి (30)ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బీఆర్ఎస్ కార్యకర్త ఎనగందుల గంగరాజం సతీమణి లత (45) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, కంటే రెడ్డి, దయ్యాల పెద్దులు, నారాయణ, ఉప్పులూటి గణేష్, సింగారపు గంగాధర్, గంగారాజం, గణేష్, చిట్టపురం నర్సయ్య, మనిదీప్, రాగుట్ల నరేష్, ఆకుల గంగాధర్, దయ్యాల సుదర్శన్, జోగింపల్లి గంగాధర్, పల్లి మల్లయ్య, ఎల్లాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3న దసరా పండుగ సెలవు ప్రకటించండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణిలో అక్టోబర్ 3న దసరా పండుగ సెలవు ప్రకటించాలని కోరుతూ సింగరేణి సిఅండ్ ఎండికి ఆగస్ట్ 9న లేఖ రాయడం జరిగిందని గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు రావడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతారని, ఎందుకంటే దసరా, గాంధీ జయంతి విరుద్ధమైన పండుగలని ఆయన అన్నారు. అదేవిధంగా గాంధీ జయంతి రోజున అహింస దినం పాటించాలని, కానీ దసరా పండుగ అలా కాదని దీనికి విరుద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. దీనిపై సిఅండ్ఎండి, 2డెరెక్టర్ పాతో చర్చించగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 3న దసరా పండుగ సెలవు ప్రకటిస్తే సింగరేణిలో కూడా అమలు చేస్తామని చెప్పారని, కానీ ఎఐటియుసి యూనియన్ ప్రభుత్వ ప్రకటనతో సంబంధం లేకుండా ఖచ్చితంగా అక్టోబర్ 3న దసరా పండుగ సెలవు ప్రకటించాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కార్మికులు పండుగ సెలవు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సింగరేణిలో దసరా పండుగ కార్మికులకు అతిముఖ్యమైన పండుగ అని,చాలా సంతోషంగా జరుపుకుంటారని,దీనిని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం దసరా పండుగ సెలవును అక్టోబర్ 3న ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని కార్మిక సంఘాలు దసరా పండుగ సెలవు విషయంలో వివిధ రకాల ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకునే విధంగా వ్యవహరిస్తు న్నారని, కానీ గుర్తింపు సంఘం ఎఐటియుసి గత నెలలోనే యాజమా న్యంకు అక్టోబర్ 3న దసరా పండుగ సెలవు ఇవ్వాలని లేఖ రాయడం జరిగిందని,కార్మికులు యూనియన్ కృషిని గమనించాలని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టండి

**టియుసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టాలని టియుసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యం అన్నారు. గోదావరిఖనిలో టియుసిఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ యథేచ్ఛగా కార్మిక వ్యతిరేక విధానాలను అమల్లోకి తీసుకొస్తున్నారని, 29 కార్మిక చట్టాలను నాశనం చేసి కేవలం పారిశ్రామికవేత్తలు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ ను ఆమోదించడం జరిగిందన్నారు. ఆ లేబర్ కోడ్స్‌లలో పని గంటల పెంపు అన్నది కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. వాటి ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని 282 జీవోను అమల్లోకి వచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ తిరిగి మోడీ విధానాలను ఆమోదించడం సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో తీర్పు



వచ్చిందని, 9 సంవత్సరాలు గడుస్తున్న చాలీచాలని జీతాలతో జీవిస్తున్న శ్రామిక వర్గానికి సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ జీవోలను ప్రభుత్వం ఎందుకు సవరించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లాలో ఎదుర్కొంటున్న కార్మిక వర్గ సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించారు. ఈ సమావేశంలో నాయకులు ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడేపు శంకర్, మార్త రాములు, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, పుల్లూరి నాగభూషణం,తూళ్ళ శంకర్, చిలుక రాజు,మాటేటి పోషం,మాట్ల సమ్మయ్య తదితరులున్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం యాదగిరిగుట్ట తిరుమలగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయం మూసివేశారు.తిరిగి సోమవారం ఉదయం ముడు గంటలకు తెరవనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేసారు.ఆది,సోమవారం మధ్య ఈ సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుందని ఆలయ పండితులు వెల్లడించారు.ఆదివారం రాత్రి 8:58 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని 8వ తేదీ తెల్లవారుజామున 2:25 గంటలకు చంద్రగ్రహణం ముగుస్తుందని తెలిపారు.రాత్రి 8:58 కి ప్రారంభమై అర్ధరాత్రి 2:25 గంటల వరకు ఎక్కువ సమయం కనిపించే అవకాశం ఉంది. ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది.ఇదిలా ఉండగా రెండూవేల ఇరవై రెండవ సంవత్సరంలో భారత్ నుంచి అత్యంత ఎక్కువ సేపు కనిపించే సంపూర్ణ చంద్రగ్రహణంగా నిలవనుందని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే రెండు



వేల పద్దెనమిది జూలై ఇరవై ఏడు తర్వాత భారత్లోని అన్ని ప్రాంతాల నుంచి సంపూర్ణ చంద్రగ్రహణాన్ని వీక్షించడం ఇదే మొదటిసారి కానుందని పుణెలోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్ లో అసోసియేట్ ప్రొఫెసరా పనిచేస్తున్న దివ్యా ఒబెరాయ్ చెప్పారు. మళ్లీ ఇలాంటి సంపూర్ణ చంద్రగ్రహణం చూడాలంటే రెండూవేల ఇరవై ఏనమిది డిసెంబరు ముప్పై ఒకటవ తేదీ వరకూ వేచి చూడాలన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

**మాజీమంత్రి,శాసనసభ్యులు :గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

**సూర్యాపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ నాయకుల పైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,అన్నారు. ఆదివారం దూరజ్‌పల్లి లో సూర్యాపేట కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాషా అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, మంత్రులకు పాలన చేతకాక పోలీస్ లను ముందుపెడున్నారని అన్నారు.ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతు యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా కేసులు పెట్టడం దుర్మార్గం అని అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం అన్నారు. మాజీ కౌన్సిలర్ ను ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గం ఎంతవరకు కరెక్ట్ ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు.ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గి మాజీ కౌన్సిలర్ భాషను పోలీసులు విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని ప్రజల ఒత్తిడితోనే ప్రభుత్వం మెడల వంచాలని, తెలియజేశారు.ఇటువంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించు




కోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు, కొనసాగుతాయని, పిలుపునిచ్చారు. ప్రజల్లో 6 గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడుతు ఎన్ని కేసులు పెడతారో. ఎంత మందిని జైల్లో పెడతారో తేల్చుకుంట్నా, ఉద్యమాలు. ఇటువంటి కేసులు మాకు కొత్త కావన్నారు. ప్రజా ఉద్యమాలు మొదలైతే. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరని, ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్ననని లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దని సూచించారు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చేయాలని, ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంటే ముందు వాటిపై దృష్టి పెట్టండని సూచన చేశారు. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడం పై పెడితే బాగుంటుందని హితవు పలికారు.చిల్లర కేసులకు బి ఆర్ ఎస్ శ్రేణులు, భయపడే పనిలేదని,కార్యకర్తలకు మనోధైర్యం ఇచ్చారు.

# మంథని వార్త



## అబ్బాపూర్ రైతు వేదిక లో యూరియా సప్లై చేయాలి

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన రైతులు గ్రామపంచాయతీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.అబ్బాపూర్ రైతు వేదికలో యూరియా సప్లై చేయాలని గ్రామస్తులు,రైతులు డిమాండ్ చేశారు. ఇటు పత్తిపాక సహకార సంఘం అటు జూలపల్లి సహకార సంఘం వారు పట్టించుకోక రైతులకు యూరియా బస్తాలు ఇవ్వడం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు సహకార సంఘం జూలపల్లి లో విలీనం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ప్రతి వ్యవస్థ లో అబ్బాపూర్ రైతులకు,గ్రామస్తులకు చిన్న చూపు చూస్తున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి స్థానిక నాయకులు,ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని అబ్బాపూర్ రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతుల కోరారు. అబ్బాపూర్ ఓటర్లు ధర్మపురి నియోజకవర్గం నుండి పెద్దపల్లి నియోజకవర్గానికి మార్చాలని ఎటు చూసినా చివరి గ్రామంగా చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఇటు పోతే అటు అటు పోతే ఇటు అని యూరియా కోసం రైతులను కాలయాపన చేస్తున్నారని రైతులు గ్రామపంచాయతీ వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు.తమ పంటలకు సరిపడా యూరియా అందించని యెడల స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్,డైరెక్టర్ జంగం సతీష్,మాజీ డైరెక్టర్ మల్లారెడ్డి, నరసయ్య, బీరయ్య, మల్లేశం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ద్వారా బంధనం

**మఠంపల్లి. సెప్టెంబర్ 07 ప్రభాతవార్త.**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మహార్నివేదన అనంతరం ఆలయ అర్చకులు ద్వార బంధనం చేశారు. ఆదివారం సాయంత్రం సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున ఆలయ ప్రధానద్వారాన్ని మూసివేశారు.తిరిగి సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణానంతరం పది గంటలకు స్వామివారి దర్శనానికి భక్తులకు యధావిధిగా అనుమతి ఇవ్వనున్నారు.ఆలయంలో పూజలు జరగనున్నాయి. సోమవారం ఆర్జిత సేవలు అనగా నిత్య కళ్యాణం వాహనాల పూజలు నిలిపివేస్తున్నట్టు ఆలయ అనువంశిక ధర్మకర్త లు చెన్నూరి మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఈవో సిరికొండ నవీన్ అర్చకులు తెలిపారు.

## జిల్లా,స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా కృష్ణారెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్తఎండపల్లి

మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కె,కృష్ణారెడ్డికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, వీరికి ఆదివారం రోజున జగిత్యాల జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 2025 సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జిల్లా స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి ,జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి రాము , ప్రజాప్రతినిధులు, అధికారులు,బోధకులు తదితరులు పాల్గొన్నారు. కాగా



గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో బోధిస్తున్న తోటి ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి కి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డ్ రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ ఎన్ శ్రీలత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు

## ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త.

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన టి పి టి ఎఫ్ నాయకులు ఉపాధ్యాయుల, ఆశ్రమ పాఠశాలల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న డిప్యూటీ వార్డెన్ వ్యవస్థను రద్దు చేయాలని వారు కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, సి ఆర్ టి ల జీతాలను, ఔట్సోర్సింగ్



వర్కర్ల వేతనాలను ప్రతినెల చెల్లించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ బాధ్యులు ఆత్రం భుజంగరావు, భోగ రమేష్, కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్,కనక వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పెగడపల్లి మండల ఉపాధ్యాయులు

పెగడపల్లి, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పెగడపల్లి మండలం దోమలకుంట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నాగరాజు యాదవ్ , మద్దలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు జూపాక శ్రీనివాస్ ఎంపికయ్యా రు. ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టభధ్రుల శాసనమండలి సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డి ,



కలెక్టర్ సత్యప్రసాద్ , అడిషినల్ కలెక్టర్ లత ,జిల్లా విద్యాశాఖాదికారి కె.రాము తదితరులు ఉన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల వార్డులు అందుకున్న ఉపాధ్యాయులను పెగడపల్లి మండల విద్యాధికారి ఎమ్. సులోచన, మండల ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్యకర్తకు దిశనిర్దేశం చేశారు

బుగ్గారం ప్రభాతవార్త 7

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం పోచమ్మ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలోకి యువకులు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు అన్నారుబుగ్గారం మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో బుగ్గారం నడిబొడ్డున ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ నిర్మిస్తున్నామని అదేవిధంగా హెల్త్ సెంటర్ నిర్మాణం లో ఉందని రైతులు వరి ధాన్యం పండిస్తే మిల్లర్లు కటింగ్ చేస్తే గత ప్రభుత్వం పట్టించుకోలే ఆ సమయంలో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారికి సన్నం బియ్యం ఇస్తుందని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చామని అన్నారు. త్వరలోనే బుగ్గారం మండల కేంద్రంలో బుగ్గారం నుండి సిరికొండ గ్రామం వరకు డబుల్ రోడ్డు, బుగ్గారం గంగాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు శాశ్వత భూమి కేటాయించి ఏర్పాటు చేస్తామని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్లు సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ పట్టుకొని గత ప్రభుత్వా నాయకులు నీళ్లను పట్టుకుపోతున్నారు కానీ ధర్మపురి ప్రజలకు ఏం అన్యాయం చేశారని మనకు మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఉన్న చెరువులోకి సాగునీరు ప్రాజెక్టు పట్టుకువచ్చి రైతులకు సాగునీరు అందించే బాధ్యత నాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అప్పటినుండి రైతులువరి ధాన్యం విషయంలో కటింగ్ లేకుండానే కొనుగోలు చేస్తుందని అన్నారు. బుగ్గారం మండలంలో వందలలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. మీ ఆశీర్వాదంతో మీరు మమ్మల్ని గెలిపిస్తే మీకు నిరంతరం అందుబాటులో ఉంటున్నానని, ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటానని అన్నారు. రైతులకు రైతు భరోసా కింద 9,000 కోట్లు రైతులకు అందించామని అన్నారు. మీకు అందుబాటులో ఉండే నాయకుడిగా మీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలిచిన ఓడిపోయిన ప్రజలలో ఉంటున్నారని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల పార్టీల నుండి దాదాపు 100 మంది పైగా యువకులు ,నాయకులు మంత్రి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్, తాజా మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్, కాంగ్రెస్ నాయకులు కండ్లే మదన్, బీర్పూర్ తిరుపతి, రెంటం శ్రీధర్, కొడిమ్యాల రాజన్న, సంతోష్ కుమార్, బత్తుల తిరుపతి మాజి మార్కెట్ కమిటీ నెంబర్ జంగ శీను తదితరులు పాల్గొన్నారు.




## చంద్రగ్రహణం సందర్భంగా నృసింహాలయం మూసివేత

ధర్మపురి, ప్రభాతవార్త.



సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్షీ ్మనరసింహస్వామి దేవాలయం తో పాటు అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం వేళలో మూసివేశారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు అభిషేకం, హారతి,మంత్రపుష్పం, మహా నీవేదన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 1 గం.కు దేవాలయాన్ని మూసివేశారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 9.30 గం.నుండి భక్తులు యధావిధిగా దర్శించుకోవచ్చని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు.

## తాత్కాలిక బోధకులు, ఆయాల పోస్టులకు భారీగా దరఖాస్తులు

,ఎండపల్లి ,ప్రభాత వార్త



మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ప్రభుత్వం నూతనం గా ప్రవేశ పెట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో బోధించడానికి తాత్కాలిక పద్ధతిలో 10 నెలల కాలానికి ,బోధకులుగా ,అలాగే ఆయాలుగా విధులు నిర్వహించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించగా యువత నుండి అనూహ్య స్పందన వచ్చిందని మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ పేర్కొన్నారు.మండలంలోని కొత్తపేట పాఠశాలకు సంబంధించి బోధకులు పోస్ట్ కు 24 మంది, ఆయా పోస్ట్ కు 12 అభ్యర్థులు, పడకల్ పాఠశాలలో బోధకులు పోస్టుకు గాను 06, ఆయా పోస్ట్ కు 4 , గుల్లకోట పాఠశాలలో బోధకులు పోస్టుకు 15 మంది ఆయా పోస్టుకు 05, పాత గూడూర్ పాఠశాలలో బోధకులు పోస్టుకు 17 మంది ఆయా పోస్టుకు 05 ,నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొత్తంగా నాలుగు పాఠశాలలో బోధకుల పోస్టులకు 62 మంది, అలాగే ఆయా పోస్టులకు గాను 26 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల, ప్రభుత్వ నిబంధనల, ప్రకారం నియామక ప్రక్రియ జరుగుతుందనీ మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

విద్యుత్ నియంత్రికకు కంచె పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల అధికారుల నిర్లక్ష్యాన్లికి మేక మృతి చెందింది. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద గల విద్యుత్తు నియంత్రికకు గత రెండు నెలల క్రితం గొర్లు తగిలి మృత్యువాత పడ్డాయి. నియంత్రికకు కంచ సరిగా లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని వార్త దినపత్రికలో వార్తా ప్రచురించిన అధికారులు స్పందించకపోవడం విద్యుత్ నియంత్రికకు కంచ పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఆదివారం మండల కేంద్రం లోని సందేవేని బుచ్చయ్యకు చెందిన మేక నియంత్రిక కు చుట్టు ఉన్న తీగను తినడానికి వెళ్లి నియంత్రికకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు 15 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభ్నుత్వ ఆదుకోవాలన్నారు. విద్యుత్ నియంత్రిక జనావాసాల మధ్య ఉండడం తో కంచె ఏర్పాటు చేయాలని కోరీనా అధికారులు పేడచెవిన పెట్టడంతో ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచెను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు

# యూరియా కోసం.. రాళ్లు, కర్రలతో కొట్టుకున్న రైతులు.. ఆఫీస్ ఫర్నీచర్ ధ్వంసం..

## అయిన ఒక రైతుకు.. ఒకే బస్తా.. ఇది సర్కారు తీరు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

దేశంలో పాలక ప్రభుత్వాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు జై జవాన్.. జై కిసాన్ అంటూ రైతే దేశానికి వెన్నుముక అంటూ, ఆ రైతుల వెన్నుముకలను రెండు నెలలుగా విరిచిపారేస్తున్న సంఘటనలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం జరుగుతునే ఉన్నాయి. ఇక్కడ చూసిన ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లలో నిలబడడం, చెప్పులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, బడికి పోయే విద్యార్థులను సైతం క్యూలైన్‌లలో నిలబెట్టి పొద్దాంత పోరాటం చేస్తే.. పొద్దుపూకే సరికి సాధించిన విజయం ఆ ఒక్క యూరియ బస్తే. 45రోజులుగా యూరియ బస్తాల కోసం రైతాంగం, కరీంనగర్ పాత జిల్లా పరిధిలో యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ఆదివారం సైదాపూర్ మండలం వెన్నంపల్లి ప్రాథమిక సహకార సంఘం వద్ద యూరియా కోసం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రైతులు అర్ధరాత్రి నుండి క్యూలైన్‌లలో పడిగాపులు కాసి, చివరకు వారిలో ఓపిక నశించిపోవడంతో రైతులు యూరియా బస్తాల కోసం ఒకరిపై ఒకరు కర్రలు, రాళ్లు, చెప్పులు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలు పలువురు రైతులకు స్వల్ప గాయాలు అయినట్లు రైతులు వాపోయారు. వెన్నంపల్లి సహకార సంఘానికి 330 బస్తాల యూరియా రాగా, పంపిణీలో జాప్యం జరుగుతుందని రైతులు ఆగ్రహించి, ఆందోళనకు దిగారు. దీనితో సహకారం సంఘం కార్యాలయంలోకి దూసుకెళిన ఫర్నీచర్ ధ్వంసం చేసారు. ప్రసుత్తం ఉన్న యూరియా బస్తాలను పంపిణీ చేయాలని నినాదాలు చేసారు. కార్యాలయ సిబ్బంది, భద్రతగా ఉన్న పోలీసులు రైతులను శాంతింపజేసారు. ఇది ఇలా ఉండగా హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని ఇల్లందకుంట మండలం మల్యాల సింగిల్ విండో పరిధిలోని పాతర్లపల్లి గ్రామానికి 50 బస్తాల యూరియా కేటాయించారని రైతులకు తెలవడంతో వృద్ధులు, మహిళ రైతులు గ్రామపంచాయితీ కార్యాలయం ముందు టోకెన్ల కోసం ఆదివారం తెల్లవారుజామున నుండే బారులు తీరారు. అయిన రైతులకు యూరియా బస్తాలు లభించకపోవడంతో వారు ప్రభుత్వాన్ని, నాయకులను శాపనార్థాలు పెడుతూ వెనుదిరిగిపోయారు. ఎక్కడ చూసిన హుజురాబాద్ డివిజన్‌లో యూరియా కొరత వల్ల రైతులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత జరుగుతున్న స్థానిక నాయకులు కానీ, కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో ప్రదాన పాత్ర పోషిస్తున్న రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, అడ్లూరి లక్ష్మన్‌లు జిల్లా రైతాంగ సమస్యలను పట్టించుకోకపోవడంపై సర్వత్ర జిల్లా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఒక పక్క భారీ వర్షాలతో అనేక ప్రాంతాలలో పంటలు నష్టం జరిగిన మరోపక్క యూరియా కోసం 45రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్న అన్నదాతలకు అండగా భరోసా కల్పించి, తోడుగా నిల్వ వల్సిన జిల్లా మంత్రులు ఎక్కడున్నారు..? అంటూ కరీంనగర్ జిల్లా రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడంతో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంట నష్ట పరిహారం ఇంకేప్పుడు ఇస్తారు..? యూరియా కష్టాలు ఎప్పుడు తీరుస్తారు..? అంటూ జిల్లా రైతాంగం మంత్రులపై మండిపడుతున్నారు. ఇప్పటికైన జిల్లాలోని రైతుల యూరియా సమస్యలను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.









# శవాలపై పేళాలు ఏరుకుంటున్నారు.. నిద్రమత్తులో రాజకీయ పార్టీలు..

## అధికారుల ఇష్టారాజ్యం.. అండగా ఉన్న నేతలకు బోజ్యం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవకులుగా ఉండవల్సిన నాయకులు.. యాజమానులుగా వ్యవహరిస్తూ అధికార యంత్రాంగానికి తోత్తులుగా మారడం, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు నిద్రమత్తులో ఉండడంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో అధికారుల రాజ్యం.. అండగా ఉన్న నేతలకు బోజ్యంగా మారింది. చివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ బోనంజాగా ఇచ్చిన మూడు కోట్ల రూపాయలలో అవినీతి రాజ్యమేలుతూ, స్మశాన వాటిక మరమ్మత్తులలో శవాలపై పేళాలు ఏరుకుంటున్న దూరదృష్టకర సంఘటనలు జమ్మికుంట పట్టణంలో సామాజిక కార్యకర్త, ఆర్‌టిఐ దరఖాస్తు చేయడంతో బట్టబయలు అయిన సంఘటన పట్టణంలో సర్వత్ర చర్చనీయంశంగా మారింది. రాష్ట్రంలోని 154 పురపాలక సంఘాలలో జమ్మికుంట వ్యాపార, వాణిజ్య కేంద్రం అటు అభివృద్ధిలోను, ఇటు ప్రభుత్వానికి పన్నుల చెల్లింపులోను ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటూ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నూరు శాతం టాక్స్‌లు చెల్లించడంతో రాష్ట్రంలోనే బెస్ట్ మున్సిపాలిటీగా పేరుపొందిన జమ్మికుంట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కోసం మాట తప్పని.. మడమ తిప్పని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు జమ్మికుంట మున్సిపాలిటీకి బోనంజాగా స్పెషల్ ప్యాకేజి విడుదల చేసింది. ఈ నిధులను 30 వార్డు పరిధిలోని ప్రజలకు అత్యవసరమైన మౌళిక సదుపాయాల కోసం ఖర్చు చేయవల్సిన మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని, లోలోపల రెండోకంటికి తెలియకుండా 75లక్షల రూపాయలను స్మశాన వాటిక పక్కన ప్రవహించే వాగు పూడిక తీతల కోసం కేటాయించగా, నాయిని చెరువు నుండి గుండ్ల చెరువు వరకు 25ఫీట్ల వెడల్పుతో ఉన్న రోడ్డును కొంతమంది కబ్జాదారులు 3-4 ఎకరాల మేర రహదారిని కబ్జా చేసుకుని కొట్లాది రూపాయల భూమిని కొల్లగొట్టిన వారితో అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై అయ్యారని మూడు కోట్ల రూపాయల నిధులపై జిల్లా ఉన్నతాధికారులకు ఆర్‌టిఐ రూపాన (రైట్ టు ఇన్ఫర్మేషన్) బోళ్ల స్వామి అధికారులు అధారాలతో యుక్తంగా నిధుల కేటాయింపు వివరాలు ఇవ్వడంతో వారం రోజుల క్రితమే జిల్లా కలెక్టర్‌కు గత సోమవారం ప్రజావాణిలో మూడు కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేసినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం అందింది. గతంలోనే 19వ వార్డులో 5లక్షల రూపాయల నిధులు కేటాయించి, ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండా 80లక్షల రూపాయల ప్రజల సొమ్మును మున్సిపాలిటీ అధికార యంత్రాంగం దుర్వినియోగం చేసిందని, వారు చేపట్టిన ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బోళ్ల స్వామి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. మూడు కోట్ల రూపాయల నిధులను పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలో ప్రతియేట వర్షాలకు నీట మునుగుతున్న ప్రాంతాలను కాపాడేందుకు నిధులు కేటాయించకుండా 50వేల రూపాయలతో జెసిబి కిరాయికి తీసుకుని వీణవంక రూట్‌లో గల స్మశాన వాటిక మోరి కొద్ది దూరం వరకు ఉన్న కాల్వను సాఫ్ చేయడానికి 75లక్షల రూపాయలు కేటాయించడం పట్ల పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపాలిటీలో పాలకవర్గ కాలపరమితి ముగిసినప్పటి నుండి ఎనిమిది నెలల కాలంలో చెపట్టిన అభివృద్ధి పనులపై కేటాయించిన నిధులపై, ప్రభుత్వం నుండి వచ్చిన నిధులపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు, సామాజిక కార్యకర్త బోళ్ల స్వామిలు జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని రాజకీయ పార్టీల నేతల మాత్రం పట్టి పట్టనట్లు.. నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిచడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విడుదల చేసిన మూడు కోట్ల రూపాయలపై 48గంటల్లో నిజానిజాలు విడుదల చేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# చంద్ర గ్రహణంతో ఆలయాల మూసివేత

*వేములవాడ, ప్రభాతవార్త.*

ఆదివారం సంభవించిన చంద్రగ్రహణంతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, అనుబంధ ఆలయాలను మూసివేసినట్లు ఆలయ ఈఓ



రమాదేవి తెలిపారు. ఉదయం 11.25 నిమిషాలకు వరకు జరిగే సేవలను నిర్వహించినట్లు, అనంతరం ఆలయాలను మూసివేసివేసినట్లు తెలిపారు. తిరిగి సోమవారం గ్రహణ మోక్ష కాలం ఉదయం 3.45 నిమిషాల తరువాత సంప్రోక్షణ జరిపిన అనంతరం మంగళవాయిద్యాలు, సుప్రభాతము, అనంతరం ప్రాతఃకాల పూజ జరిపి, భక్తుల దర్శనం, నిత్య విధులు యథావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కాంప్లెక్స్ ఎరువుల సబ్సిడీ శాతం పెంచాలి

## సేంద్రియ ఎరువులపై జీఎస్టీ ఎత్తివేయాలి

## బతుకమ్మ కుంట కు పడిన గండి ని పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

*సారంగాపూర్ ప్రభాత వార్త :*

కాంప్లెక్స్ ఎరువుల పై సబ్సిడీ శాతం పెంచాలని, అలాగే సేంద్రియ ఎరువుల పై జీఎస్టీ ని సున్నా శాతం వర్తింపచేస్తే రైతులు యూరియా వాడకం తగ్గుతుంది అని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రం లో ని బతుకమ్మ కుంట కు వరద నష్టం తో గండి పడడం తో కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి పరిశీలించారు అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దీని పై సంక్షేమ శాఖ మాత్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ కు లేఖ రాసినాని అన్నారు బతుకమ్మ కుంట దగ్గర నీరు నిల్వ ఉండడం తో జంతువులకు తాగునీటిని అందుబాటులో ఉంచడం దానిని నీటి పారుదల కోసం కూడా ఊప యోగిస్తారని అన్నారు వరద నష్టానికి నీరు నిలువ లేక ఇబ్బందులు తలెత్తు తయాన్నారు వరద నష్టాన్ని గండి ని పుడ్చడానికి త్వరితగతిన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తానని అన్నారు సేంద్రియ ఎరువులపై జీఎస్టీ ఎత్తి వేయాలి సేంద్రియ ఎరువుల పై జీఎస్టీ ఎత్తివేస్తే ధర తగ్గి సేంద్రియ ఎరువులు రైతులు అధికంగా వాడుతారన్నారు, దానితో యూరియా వాడకం తగ్గుతుంది అని అన్నారు సేంద్రియ ఎరువులపై ప్రత్యేక సబ్సిడీ విధానం ప్రవేశపెట్టి, వాటి ఉత్పత్తిని ప్రోత్సహించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు కలిగిన సేంద్రియ ఎరువులపై రైతుల్లో నమ్మకం ఏర్పడేలా సరైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సహజ వ్యవసాయంపై దృష్టి పెట్టినా, అమలులో స్పష్టత లేకపోవడం వల్ల రైతుల్లో సరైన అవగాహన లేదన్నారు అలాగే, కాంప్లెక్స్ ఎరువుల ప్రయోజనాలు బహుళంగా ఉన్నా, సబ్సిడీ లేకపోవడం వల్ల వాటి వినియోగం చాలా పరిమితంగా ఉంది. వాటి పై సబ్సిడీ పెంచలన్నారు దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు యూరియా వినియోగం తగ్గించాలంటే కాంప్లెక్స్ ఎరువుల సబ్సిడీ శాతం తక్కువ ఉంది సబ్సిడీ పెంచితే రైతులు కాంప్లెక్స్ ఎరువుల పై మొగ్గు చూపుతారు అని అన్నారు యూరియాకు ఉన్న నికర ధర ఇతర ఎరువులతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో, అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువగా వాడుతున్నారు., డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి ఇతర ఎరువుల ధరలను తగ్గిస్తూ, సబ్సిడీ పెంచి సమతుల్యాన్ని సాధించాలన్నారు అదే సమయంలో జీవన ఎరువులపై ప్రత్యేక సబ్సిడీ విధానం ప్రవేశపెట్టలన్నారు, వాటి ఉత్పత్తిని ప్రోత్సహించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు కలిగిన జీవన ఎరువులపై రైతుల్లో నమ్మకం ఏర్పడేలా సరైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రా రామచంద్రా రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, నాయకులు ఆకుల రాజిరెడ్డి, కొక్కు గంగన్న, శేఖర్, లక్ష్మారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

